*Issued on 30-5-'59*

Volume. XXI

No. 6

13th December, 1958.
(Saturday)

# Andhra Pradesh Legislative Assembly Debates

## OFFICIAL REPORT

### Part II—Proceedings other than Questions and Answers

---

CONTENTS

| | Pages |
|---|---|
| Business of the House .. | 375-381 |
| Discussion Re : | |
| Land Assignment Rules | 382-423 |

NOTE : * at the commencement of the speech denotes confirmation from the Member not received in time.

Printed by Ajanta Printers, Secunderabad,
for the Director, Government Printing Press, Hyderabad-A. P

# THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

[*Part II – Proceedings other than Questions and Answers*]

## OFFICIAL REPORT

---

*Eighteenth day of the Sixth Session of the Andhra Pradesh Legislative Assembly*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Saturday, the* 13*th December, 1958*

The House met at Nine of the Clock

[MR SPEAKER IN THE CHAIR]

## QUESTIONS AND ANSWERS

( SEE PART I )

### BUSINESS OF THE HOUSE

*Mr. Speaker* Mr Sudarsanarao makes a complaint upon the press that his name was published as a communist member. I draw the attention of the Andhra Janata about this complaint. He is not a communist He is a congressman

శ్రీ ఎ ఎరుకనాయుడు (సాలూరు - జనరల్) అధ్యక్షా, నా పేరుకూడ కాంగ్రెసులో వ్రాశారు

మిస్టర్ స్పీకర్ నేను కాంగ్రెసు కాదు. Socialist అని complaint చేయవచ్చును

రెవిన్యూమంత్రి (శ్రీ కె వెంకటరావు) మొన్నటివరకు ఆయన మా కాంగ్రెసు candidate యేనండి

శ్రీ జి ఎల్లమందారెడ్డి (కవిగిరి) On a point of order Sir ఇప్పుడు 504 ప్రశ్నలో మంత్రిగారు సమాధానము చెపుతూ ఈ ప్రశ్నను అసలు admit చేసే question ను, speaker యొక్క అధికారాన్ని ప్రశ్నచేస్తూ వ్రాసిన ఒక విషయాన్ని చదివారు Central Government subjects అయినాగాని రాష్ట్రి

ప్రభుత్వానికి సమాచారము వస్తూ వుంటుంది కాబట్టి మనము ఆ సమాచారమును తెలుసుకొనుటకు అడగడము సంప్రదాయము రైల్వేలకు సంబంధించిన విషయాలు గాని, ఇతర పరిశ్రమల విషయములో గాని మన రాష్ట్రమునకు సరియైన వాటా వచ్చినదా లేదా అని అడిగితే సమాధానములు ఇస్తున్నారు మన రాష్ట్ర ప్రభుత్వమునకు అధికారము లేకపోయినా సమాచారము వస్తుంది కాబట్టి వారు ఇవ్వడం, మీరు allow చేయడము జరుగుతోంది Allow చేసిన తరువాత supplementary questions సందర్భములో ఆ కోటులో speaker కు admit చేసే అధికారాన్ని question చేశారు ఈ విషయము సభా హక్కులకు భంగమని తమరు ఆలోచిస్తారని కోరుతున్నాను

మిస్టర్ స్పీకర్ వారు question చేశారు వీరు ఏమి చేయగలరు? Central Government కు వ్రాయడము వీరిపని వ్రాయకపోతే తప్పు, తమ తరఫున ప్రతినిధులుగా వ్రాసి వచ్చిన సమాచారమును చదివారు మనం వారిని ఏమి చేయగలము?

శ్రీ పి సుందరయ్య (గన్నవరం) గవర్నమెంట్ ఆఫ్ ఇండియా తరఫున ఉద్యోగస్థులు సమాధానము యీ రకముగా యివ్వడము మన శాసన సభకు, మన అధ్యక్షునికి అగౌరవమైన విషయము Constitution లో కొన్ని State Subjects list వుంది ఆ list లోని అనేక ప్రశ్నలు పార్లమెంటులో వేస్తూ వుండడము, వారు ఆ సమాచారమును రాష్ట్ర ప్రభుత్వములనుంచి తెప్పించుకొని సమాధానములు ఇస్తూవుండడము జరుగుతున్నది కేంద్ర ప్రభుత్వము వారు ఇలాంటివి అడిగినపుడు మన రాష్ట్ర ప్రభుత్వపుద్యోగస్థులు కూడ ఇది మా state కు సంబంధించింది అని అనడము Constitution ఒప్పుతుందా ? మన ప్రభుత్వాన్ని, స్పీకర్‌ను అవమర్యాద చేశారుకాబట్టి ఇక ముందుపార్లమెంటులో State list లోవచ్చిన subjects కు వారికి సమాధానము పంపించ కుండావుండాలి తమరు ruling ఇస్తారా ?

మిస్టర్ స్పీకర్ ఏమి వ్రాశారు— స్పీకరును గురించి ? చదవండి

*The Minister for communiations Sri M. Narasinga Rao* The Minister for Communications, Government of india, Ministry of Transport & Communications, had informed this Government that the administrative control over the major ports vested in the Central Government They had also informed that the major ports fall in the Union List and they presumed that the Speaker of the State Legislature would have been moved regarding the admissibility of the above question in the Assembly.

ముఖ్యమంత్రి (శ్రీ యన్ సంజీవరెడ్డి) "ఇది ఇక్కడ వేయవలసిన ప్రశ్న కాదు, స్పీకరుగారిని కోరివుండవలసినది," అని జవాబు వారు పంపారు It is guarded language Mr Speaker, Sir

శ్రీ పి సుందరయ్య ప్రభుత్వము కోరివున్నది Speaker అనుమతిచేశారు

It should have been presumed It has not been suggested to the Government that you should approach the Speaker and not allow those things

ఇది స్పీకరుయొక్క అధికారములో లేదని వ్రాశారు స్పీకరుగారికి rules బాగా తెలుసు

శ్రీ కె వెంకటరావు తెలిసివుండడముకంటె 'మీరు చెప్పడమువల్ల ఎక్కువ తెలుస్తుందేమో' అని అన్నారు

శ్రీ పి సుందరయ్య నాకన్నా, వెంకటరావుగారికన్నా స్పీకరుగారికి ఎక్కువ తెలుసు

శ్రీ కె వెంకటరావు తమయొక్క శక్తి సామర్ధ్యాలను గురించికాని, వారికి తెలియదనికాని నేను అన్నానా ? అలా అనలేదు

శ్రీ పి సుందరయ్య నా శక్తి సామర్ధ్యాల గురించి చెప్పేదానికన్న మన హక్కుల గురించి, కేంద్ర ప్రభుత్వముతో పేచీ వచ్చిన దానిని గురించి మనము ఆలోచించితే బాగుంటుంది నా శక్తి సామర్ధ్యాల గురించి certificate ఇవ్వనక్కరలేదు

మిస్టర్ స్పీకర్ ఇప్పుడు ఏమిటి ప్రశ్న ?

శ్రీ పి. సుందరయ్య కాన్‌స్టిట్యూషన్ ప్రకారం మనకు సంబంధం లేకపోయినా అనేక ప్రశ్నలు, ట్రాన్స్‌పోర్టుగురించి (రైల్వేసు మన సబ్జెక్టుకాదు) అడుగుతున్నాము దానికి కేంద్రప్రభుత్వమునుంచి సమాధానము వచ్చిన తరువాత శాసనసభలో ప్రవేశపెట్టడం జరుగుతోంది అదేవిధంగా స్టేటుకు సంబంధించిన లిస్టులోనుంచికూడ రోజూ మనము ఇక్కడ అడిగేదానికన్న వందరెట్లు అదనంగా పార్లమెంటు సభ్యులు అడుగుతున్నారు

"The Government of India should be pressumed to inform the Speaker of Parliament that these things fall under the Constitution in the State List."

మనము యింతవరకు వారికి సమాధానం వ్రాయలేదు. "ఈవిషయాన్ని గురించి శాసనసభలో స్పీకరును మీరు అడిగివుండవలసినది మీకు అధికారము లేదని, ప్రభుత్వము స్పీకరువద్దకు వెళ్ళి ఉండాలని" సమాధానము వ్రాయడము

ఇది స్పీకరుమీద contempt, శాసనసభమీద contempt, Parliamentary Institution మీద contempt క్రింద చూసుకొని, కేంద్రప్రభుత్వము serious గా దృష్టిలోకి తీసికొని చేయాలి వారు తగిన సమాధానము చెప్పేటంతవరకు మన స్టేటు లిస్టులోవచ్చే ఏవిషయాలైనప్పటికి, యిప్పుడు వారు అతి జాగరూకతతో పంపిన సమాధానం తిరిగి వారికి quote చేసి పంపించేట్లు ప్రభుత్వాన్ని మీరు ఆదేశించవలెనని కోరుతున్నాను

*Mr Speaker* We must protect our dignity There is no question about it

ఈ dock మన రాష్ట్రములోనిది దానినిగురించి మన ప్రజలు అడుగుతున్నారు మనము న్యాయముగా వారికి వ్రాయడం, వారు మనకు చెప్పడం ఉన్నది అది ఒక కన్వెన్షన్ అట్లాగే వారు మనను అడుగుతున్నారు, మనము చెబుతున్నాము ఇప్పుడు ఇందులో వారు ఏమన్నారంటే—అసలు అధికారమే లేదు, స్పీకరుకు ఏదో చెప్పినట్లున్నారు, అసలు స్పీకరును అనవసరంగా అడిగినారనే మోస్తరు—అంటున్నారు దీనినిగురించి మన dignity కి consistent గా ఏమిచేస్తే బాగుంటుందో అది బాగా (exact గా) చదివి తమరు సెలవివ్వండి

శ్రీ ఎ బి నాగేశ్వరరావు (రాజమండ్రి) Original letter ఉంటే అది చదివించండి

*Mr. Speaker* The Hon. Minister knows it, the Cheif Minister knows it, and he will protect our rights

*Sri N Sanjeeva Reddy* They presumed that the Speaker of the State Legislature would have been moved regarding the admissibility of the above question in the Assembly.

స్పష్టముగా స్పీకరుగారికి యీ విషయం తెలిపిఉంటారని అనుకుంటాను, భావిస్తాను— అని అర్థం.

మిస్టర్ స్పీకర్ Admissible కాదని చెప్పిఉంటే బాగుండేదని అర్థం

శ్రీ యన్. సంజీవరెడ్డి Based on the above information, so and so • • అని చెప్పారు సుందరయ్యగారు raise చేసిన point మనస్టేటు సబ్జెక్ట్సు గురించి పార్లమెంటులో ప్రశ్నలు వేస్తున్నారు కాబట్టి, పార్లమెంటులో జరిగే ప్రతి question గురించి మనముకూడ information అడగవచ్చును— అని వారిభావం

శ్రీ పి సుందరయ్య మనస్టేటుకు సంబంధించిన subjects గురించి మాత్రమే

శ్రీ యన్ సంజీవరెడ్డి పార్లమెంటుకు సంబంధించినవి, సెంట్రల్ గవర్నమెంటుకు సంబంధించిన విషయాల గురించికూడ మనం ప్రశ్నలు వేయవచ్చును We can extend also రూర్కేలా గురించి ప్రశ్న వేయ వచ్చునా, వేయకూడదా ? It is of national importance విశాఖపట్టణం dry dock ను గురించి ఉన్నది. ప్రతి రాష్ట్రింలోను dry dock లేదు దేశాని కంతా ఒకటేఉన్నది

Can they question about this dry dock in Bengal Assembly or Punjab Assmbly ?

మిస్టర్ స్పీకర్ అది చెప్పలేము మన రాష్ట్రములో ఉన్నదానిని గురించి మన ప్రజలు anxious గా ఉన్నారుగనుక అడగవచ్చునా ?

శ్రీ యన్ సంజీవరెడ్డి అన్ని రాష్ట్రాలలోను national importance things ఉండవు మనరాష్ట్రమునుంచి కూడ పార్లమెంటులో ప్రతినిధులు ఉన్నారు వారు మన electorate పంపిన ప్రతినిధులు

They have certain right of putting question about their subjects there

వాళ్ళద్వారా సెంట్రల్ సబ్జెక్ట్సును గురించి తెలుసుకుంటే బాగుంటుంది. ఇక్కడకు వాళ్ళు పంపడమా లేదా అనేప్రశ్న లేదు

I do not want to go into the constitutional question It needs thorough study I am not prepared to answer right now.

మిస్టర్ స్పీకర్ · మనకు మూడుసబ్జెక్ట్సు ఉన్నవి—రైల్వేస్, విమానాలు విశాఖపట్టణరేవు.

శ్రీ ఎన్ సంజీవరెడ్డి వాటికి సంబంధించి information వస్తున్నది submit చేస్తూనేవున్నాము

మిస్టర్ స్పీకర్ దీనినిగురించి వారు ఎందుకు యివ్వలేకపోయారు

శ్రీ ఎన్ సంజీవరెడ్డి Information యివ్వడం question కాదు ఇది పార్లమెంటుకు సంబంధించినది కాబట్టి, అక్కడ పార్లమెంటులో మన ప్రతి నిధులు ఉన్నారు కాబట్టి వారు ప్రశ్నలువేసి information తేల్చుకుంటే బాగుండేది ప్రతి సెంట్రల్సబ్జెక్టును గురించి మనం యిక్కడ ప్రశ్నలు వేయు

టకు పిలున్నదా?—అనేది తాము నిదానంగా examine చేసి రేపో, ఎల్లుండో, ఎప్పుడోచెప్పండి

It is a deep question It applies to every State. You will have to give a lead to other States also. Madras may take up, Bengal may take up and other States may also take up.

మీరు చెప్పునది ఈఆంధ్రస్టేటుకు సంబంధించినదిగానే ఉండిపోదు కాబట్టి మీరు టైముతీసుకొని రేపో, ఎల్లుండో, ఎప్పుడైనాసరే legal implication అన్నీ జాగ్రత్తగా అలోచించి జడ్జిమెంట్ యివ్వవలసినదిగా ప్రార్థిస్తున్నాను వెంటనే దీనినిగురించి మనము చర్చించవలసిన అవసరంలేదు కావాలంటే స్పీకరుగారు యింకొకదినము నిర్ణయించి ఈవిషయం తీసుకొనవచ్చును

*Mr. Speaker* Thank you very much నెమ్మదిగా ఆలోచించి చెబుతాను రైల్వేస్, బెజవాడ Planes విశాఖపట్టణం రేవు—ఇవన్నీ ఉన్నాయి.

శ్రీ యల్లారెడ్డి పోస్టు టెలిగ్రాఫ్సుకూడా ఉన్నవి

మిస్టర్ స్పీకర్ అన్నీ చూద్దాము

*Mr. Speaker* Under Rule 74, Sri Vemayya has given notice of an adjournment motion It refers to the harassment of Harijans of Meerpet, East Taluq, Hyderabad District, by the cast Hindus to such an extent that the Harijans abandoned their houses and were rendered homeless

ఈ subject ఎవరిది? దీనినిగురించి ఎవరు చెబుతారు? విద్యాశాఖమంత్రి గారు వచ్చినతరువాత చూద్దాము

శ్రీ యన్ సంజీవరెడ్డి వారు ఇప్పుడు కౌన్సిల్‌లో ఉన్నారు—

శ్రీ యస్ వేమయ్య (బుచ్చిరెడ్డిపాలెం-రిజర్వుడ్) ఇది హోమ్ మినిస్టరుగారికి సంబంధించినది ఆఊరిలోవారిని కొట్టడం, 150 మందిని బయటికి తరిమివేయడం, చెట్లక్రిందఉండటం—మంత్రులు దర్యాప్తుచేసినా ఏమీ జరగలేదు అందువలన తమదృష్టికి తెచ్చినాము ఈరోజున దీనినిగురించి చెప్పుటకు తమరు ఏర్పాటు చేస్తామన్నారు.

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు (నందిగామ) ఈపూట కౌన్సిల్ లేదు దీనికి సంబంధించిన మంత్రిగారువచ్చి ఈవిషయమై చెప్పుటకు ఏమి అభ్యంతరం కలిగింది? ఈవిషయాన్ని Minister for Social welfare కు ఈఆఫీసువారు పంపించారు.

The Hon Minister for Social Welfare should have replied, he should have been in the seat to do that, but he has not done so.

శ్రీ కె వెంకటరావు అధ్యక్షా, దీనిలో ఒక difficulty ఉన్నది మీరు సాయంత్రం 5 గంటలకు ఆర్డరు వెస్తారు అది మా ఆఫీసుకు వె ళ్తుంది మేము ఉదయమే 9 గంటలకు అసెంబ్లీకి రావాలి ఒకపూట టైము యిచ్చి సమాధానము అడిగితే ఎట్లా చెప్పాలి ?

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ఇది పంపి అయిదురోజులయినది

*Mr. Speaker* We shall have it on the 15th It seems to be an urgent matter

శ్రీ వి విశ్వేశ్వరరావు (మైలవరం) నేను రూలు 74 క్రింద పంపిన ఒక విషయం ఉన్నది అది ఎప్పుడు వస్తుంది ?

మిస్టర్ స్పీకర్ "నేను పంపినది ఏమయినది ? ఎప్పుడు వస్తుంది" అని యిక్కడ అడగవద్దు, నా chamber లో వచ్చి అడగమని కోరుతున్నాను ఇక్కడ అడుగుట మంచిదికాదు (bad discipline) అనేక మంది సభ్యులు పంపిస్తూంటారు అన్నీ నాకు జ్ఞాపకం ఉండవు ఇక్కడ ఏదైనా general question అయితే తప్ప, లేకపోతే నా chamber లోకి వచ్చి అడగవలెనని కోరుతున్నాను సభ్యులు చాలా ప్రశ్నలు పంపించామని, 21 రోజులు అయినదని, యిక్కడ అడుగుట మొదలుపెట్టితే వాటన్నింటి విషయమై నేను చెప్పుటకు వీలుండదు. ఎజెండాలో ఉన్నవే తీసుకొంటాము

శ్రీ పి సుందరయ్య ఎవి point of attention క్రింద ఉన్నవో, ఏ adjournment motion శాంక్షన్ చేసి ఇక్కడ డిస్కషన్‌కు పెట్టదలచు కున్నారో, అవి వివరంగా ఎజెండాలో వేస్తే మంత్రులుకూడ తెలుసుకొనుటకు వీలుంటుంది

*Mr Speaker* I shall consider it

ఆన్సర్సు వచ్చిన క్వశ్చన్స్ అన్నింటిని యీ వారంలో వేయాలని నిర్ణయించాము. దానినిబట్టి రోజుకు 50 ప్రశ్నలవరకు రావచ్చును తర్వాత ఇంకా ఎన్ని ప్రశ్నలు ఆన్సరు కావలసినవి మిగిలిపోయి ఉన్నవో తెలియజేస్తాము

## DISCUSSION RE LAND ASSIGNMENT RULES

శ్రీ జి వీరయ్య (నర్సపూర్) అధ్యక్షా, రెవిన్యూ మంత్రిగారు యీ లావనీఖాస్ రూల్సు ప్రవేశపెట్టినందుకు వారికి నా ధన్యవాదాలు అర్పిస్తున్నాను ఈ రూల్సు ప్రత్యేకంగా తెలంగాణాకు చాల హానికరంగా ఉన్నవని నేను భావిస్తున్నాను తెలంగాణాలో ఖారిజ్‌ఖాతా, పోరంబోకు, గైరాన్, శికంతాలాబ్ కుంటలు లావనీఖాస్ జి ఒ నెంబరు చౌదా క్రింద తక్సీమ్ చేయబడినవి గ్రామ ప్రజానీకంలో భూమియొక్క ఆకలి చెలరేగినది తెలంగాణాలో police action తరువాత, ప్రజాప్రభుత్వము ఏర్పడిన తరువాత, లావనీఖాస్ భూముల పంపకము కొరకు కొన్ని కమిటీలు ఏర్పడినవి ఆకమిటీవారు తహశీల్‌దారు యుక్తంగా, ప్రతిగ్రామం వెళ్ళి, ఆ గ్రామాలలో ఉన్న ఖారిజ్‌ఖాతా, పోరంబోకు, గైరాన్, శికంతాలాబులు పంపిణీచేసి తఖ్తాల్ తహశీల్‌లో సమర్పణ చేశారు ఆ తఖ్తాలు కొన్ని సెక్రటేరియట్‌కు పోయి చాలావరకు మంజూరుఅయివచ్చి, జమాబందీలో పట్టాలు అమలుఅయినవి కాని కొన్నిగ్రామాల తఖ్తాలు ఏకారణముచేతనోగాని, తహశీల్ డివిజన్ జిల్లాఆఫీసులో చిక్కిపోయినవి వాటికి ఇంతవరకు పట్టాలు కాలేదు జమాబందీలో పట్టాలు పొందినవారికి నష్టములేదుగాని, ఆఫీసులలో పడి ఉన్న తఖ్తాల వారు మాత్రం యీ రూల్సు ప్రకారంగా చాలా దెబ్బతింటారని నేను మనవిచేస్తున్నాను ఆ కమిటీలు ఏర్పడి లావనీఖాస్ భూములు తక్సీమ్ అయిన తరువాత, ఏ తఖ్తాలు అయితే తహశీల్ జిల్లాలో ఉండినవో, ఆ తఖ్తాలు మాత్రం యీ రూల్సు క్రిందకు తీసుకువచ్చి, నిర్బంధంగా వాళ్ళను బేదఖలు చేయవద్దని నేను మనవి చేస్తున్నాను నూటికి పది ఎకరాలు చొప్పున గైరాన్‌కు విడిచి పెట్టాలని ఈ రూల్సులో ఉన్నది కాని బందోబస్తువాళ్ళు గైరాన్ నెంబర్లు తరిభూములమధ్య ఏర్పాటుచేసినవి కొన్ని గ్రామాలలో ఉన్నవి అవి పశువుల మేతకొరకుకూడ పనికిరాని భూములు అవి గైరాన్ భూములుగా వ్రాయబడినవి అట్టి భూములు మా తెలంగాణాలో పది, పన్నెండు సంవత్సరాల నుండి హరిజనులు, వెనుకబడిన తరగతులవాళ్ళు సేద్యము చేస్తున్నారు కాబట్టి యీ భూములనుండి వారిని బేదఖలు చేయటము న్యాయముకాదని మనవిచేస్తున్నాను జాగీర్ గ్రామాలలో, జాగీర్ గ్రామ రైతులు చాలాకాలం నుండి సాగుబడిచేసే భూమినంతా జాగీర్ ఎబాలిషన్ తర్వాత ఫారెస్టు డిపార్టుమెంటువాళ్ళు లైన్లువేసి, "ఆ భూములు లైనులోపలికి వచ్చినవి కాబట్టి, మీరు విడిచిపెట్టిపోవాలి" అని అంటున్నారు అది సరైన పద్ధతికాదని నేను మనవిచేస్తున్నాను

శికంతాలాబులుకూడ ఈ లావనీఖాస్‌నుండి ఇవ్వకూడదని ఈ రూల్సులో ఉన్నది. ఒక శికంతాలాబుకు 300, 400 ఎకరాలని బందోబస్తువారు ఒక

నెంబరు చేసినారు కాని ఆభూమిలో నీరు రానటువంటి భూమికూడ చాలా ఎక్కువగా ఉన్నది అటువంటి భూమినికూడ రైతులు సాగుచేస్తున్నారు కనుక, అటువంటి సికింతాలాబుకుకూడ పట్టా ఇవ్వాలని కోరుతున్నాను మా తెలంగాణాలో లావనీఖాస్‌భూములు 200 300 ఎకరాలు ఒకేచోట ఇచ్చినపుడు రెవిన్యూబోర్డువారు కో-ఆపరేటివ్ సొసైటీపేర భూములు మంజూరుచేసినారు కాని కో-ఆపరేటివ్ సొసైటీవారు ఇంతవరకు అక్కడ ఎటువంటి పనిచేయటం లేదు మా తాలూకాలో ఫైజాబాద్ అనే గ్రామంలో రైతులు కో-ఆపరేటివ్ సొసైటీ మోస్తరుగా భూమి కాస్తు చేస్తున్నారు కాని అక్కడ ఇంతవరకు అంజుమన్ ఏర్పాటుకాలేదు మా తెలంగాణాలో లావనీఖాస్ కమిటీలు ఏర్పాటైన తర్వాత భూములన్నీ పంపిణిఅయి, రైతులు తమతమ భూములు సేద్యం చేస్తున్నారు మా తాలూకాలో, యీ రూల్సుప్రకారం మనం భూమి పంపిణీ చేయుటకు ఒక కుంటఅయినా లేదని మనవిచేయుచున్నాను ఆ కమిటీవారు ఏ తఖ్తాలు అయితే తహశీల్‌కు సమర్పించారో ఆ తఖ్తాలు మాత్రం అక్కడ పంపిణీ అయినవి తహశీల్‌లో ప్రవేశపెట్టిన తఖ్తాలుపోగా, మిగిలిన భూమి ఏమైనా ఉంటే, యీ రూల్సు ప్రకారం తక్సీమ్ చేయవలసినదిగా మనవి చేస్తున్నాను

శ్రీమతి సుమిత్రాదేవి (జూబిలీహిల్స్ - రిజర్వుడ్) అధ్యక్షా, గౌరవనీయులైన రెవిన్యూమంత్రిగారు ప్రవేశపెట్టిన యీ రూల్సును బలపరుస్తూ, కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను పూర్వము ప్రభుత్వపాలనలో గ్రామ అవసరములకు కొంత భూమి వదిలేవారు గుట్టలు, రాళ్ళురప్పలతో కొన్ని వందల ఎకరాలుండేవి అవి పోరంబోకులు భూములు ఆ భూమిలో కాయలు, పళ్ళు చెట్లువేసుకొని తమ అవసరములు తీర్చుకొనేవారు కట్టెలకు అవసరమైన చెట్లను అక్కడ పెంచేవారు తెలంగాణాలో ఇంకొక రకము భూమిఉన్నది దానిపేరు గైరాన్ భూమి అంటే పశువులు మేసే భూమి అదికూడ రెండు వందల ఎకరాలు ఉండేవి ఇంకోరకము భూమి ఉన్నది దానిపేరు గావురాన్ భూమి పశువుల కాపరులు పశువులన్నీ ఒకచోటచేర్చి, పశువులు ఒకచోట కూడిన తరువాత వాటిని అడవులకు తోలటం జరుగుతుంది ఆ పశువులన్నీ ఒక చోటచేర్చే స్థలాన్ని గావురాన్ భూమి అంటారు ఆభూమి ఎకరమో, రెండు ఎకరాలో ఉంటుంది మరి ఇంకొకరకం భూమి ఉన్నది దానిని గాంవురాన్ అని అంటారు అంటే గ్రామకంఠం భూమి అన్నమాట అదికూడ చాలా తక్కువ ఉంటుంది ఒక ఎకరం రెండు ఎకరాలు ఉండవచ్చు. ఆ భూమిలో గ్రామస్థులు, ఇళ్ళు కట్టుకోవటం, మరుగుదొడ్లు నిర్మించుకోటం జరుగుతుంది ఈప్రకారంగా ప్రజల అవసరములకు వదలబడినటువంటి భూములు ఇవి తరు

వాత ఖారిజ్ ఖాతా భూమి అని ఇంకొక రకము భూమి ఉన్నది అది ఏవిధం గాను పనికిరాకుండా ఉండే భూమి ఆ భూమిని గడ్డికో, కంచికో వాడు కొంటారు అది దాదాపు 25 ఎకరాలు ఉంటుంది

మత్రుక అనే పేరుగల కొంత భూమి వున్నది రెండు గ్రామాల మధ్య పొలిమేర చాటున వున్న భూమిని మత్రుక అంటారు దానిని ఎందుకూ పనికి రాని భూమిగానే పరిగణిస్తారు జమనీలావర్శి అనేభూమి కొన్నికొన్ని గ్రామా లలో వుంటుంది లావార్శీ అంటే దిక్కు మొక్కు లేని భూమి అని అర్థం ఆ భూమి ప్రజలదే కాని, ఏవో కొన్ని కారణాలవల్ల ప్రభుత్వాధీనంలోకి పోయింది కాలవకు రెండుప్రక్కలావుండే భూమిని షికిన్ తాలాబ్ అంటారు ఆ ప్రదేశంలో నీళ్ళు తక్కువగా ఉన్నప్పుడు రైతులు ఉపయోగించుకుంటారు అట్లాగే షికిన్ నది, షికిన్ కుంట, షికిన్ తాలాబ్ అనే కొన్ని భూములు ఉంటూండేవి వాటిని పట్టాలమీద ఇవ్వకూడదనేది ప్రభుత్వం యొక్క ఆదేశం ఆ భూములలో సేద్యంచేస్తే నీరు వచ్చినప్పుడు మునిగిపోయి, పంటలు పాడై పోతే రైతులకు నష్టం వస్తుందనే ఉద్దేశంతో ఆ భూములను పట్టామీద ఇవ్వడం లేదు ఇప్పుడు ఎంతో కాలంనుంచి మరమ్మతులు లేక పాడైపోయిన కుంటలు చాలా ఉన్నాయి ఆ కుంటలు నీళ్ళు నిలిచే స్థితిలో కూడ లేవు మా ప్రాంతం లోని పర్కి తాలూకాలో మురుగు నీటితో కొన్ని వేల ఎకరాల భూమి సాగు అవుతున్నది కుంటలను అసలు ఉపయోగించుకోవడంలేదు వాటిని బాగు చేయించినా ఉపయోగం లేదనే ఉద్దేశంతో ప్రభుత్వంవారు బాగుచేయించడం లేదు ప్రజలు కూడా ఏదో నీరు దొరుకుతున్నదికదా యని కుంటలను బాగు చేయించమని గట్టిగా అడగడంలేదు కుంటల క్రింద సాగు కావలసిన భూమి దాదాపు 200 లేక 300 ఎకరాల వరకూ ఉంటుంది అది సేద్యానికి మంచి భూమి యని మంత్రిగారుకూడా చెప్పారు Co-operative cultivation మీదకు మన దృష్టిని మరల్చాలని మంత్రిగారన్నారు కాబట్టి కుంటల క్రింది భూమిని co-operative basis మీద సాగుచేయించినట్లయితే రైతులకు లాభదాయ కంగా ఉంటుందని నా అభిప్రాయం ఇటువంటి భూమి కొన్ని వేల ఎకరాల వరకు ప్రభుత్వానికి వస్తుందని మంత్రిగారు చెప్పారు ఎవరి స్వాధీనంలో వున్న భూమి వారిదగ్గరనే ఉండిపోయింది. నిజాయితీనిబట్టి చూస్తే దానికి పదింతల భూమిని మేము తీసుకోగలుగుతాము కొంతమంది భూస్వాములు, గ్రామాధికారులు కొన్నిభూములను స్వాధీనం చేసుకొన్నారు ఎన్నోసార్లు పైఅధికారులకు తెలియజేశాము కాని, యింతవరకు వారిని తొలగించి భూములను తీసుకున్నట్లు కనబడదు ఇప్పుడు భూమిలేనివారికి భూములివ్వాలనే ఉద్దేశం ప్రభుత్వానికున్నట్లయితే, పెద్దభూస్వాముల దగ్గర

వున్న భూములను తీసుకోనవలసి వుంటుంది అక్రమంగా భూమిని స్వాధీనం చేసుకొన్నవారిని తొలగించాలి హరిజనులే కాకుండా భూమిలేని పేదప్రజలు చాలమంది ఉన్నారు వారందరికీ భూములు లభించేటట్లుచేస్తే ప్రభుత్వం యొక్క కోరిక సఫలం అవుతుంది

గ్రామాలలో పటేల్, పట్వారీలు రెవిన్యూశాఖకు వెన్నెముకవంటి వారు వారు సుమారు 4 రికార్డులను తయారుచేయవలసి వుంటుంది వారికి ఇచ్చే జీతాలు బహుతక్కువ, 7 లేక 8 రూపాయలు మాత్రమే ఇస్తున్నారు వారు ఒకరిద్దరు గుమాస్తాలను పెట్టుకొని పనిచేయవలసి వుంటుంది వారికిచ్చే జీతం చాలదు కాబట్టి వారు ఎన్నో మోసాలు చేయవలసి వస్తోంది ఇందులో వారి తప్పేమిలేదు జీతాలు చాలనప్పుడు మోసాలు చేయకపోతే వారి అవసరాలు ఎట్లా తీరుతాయి ? వారు సీత్‌వార్, పహాణి, పైసలపట్టీ మొదలయిన రికార్డులను తయారుచేయవలసి వుంటుంది కలక్టరుగారికైనా, మంత్రిగారికైనా ఏదైనా సమాచారం కావాలంటే గ్రామాధికారులనుంచే రిపోర్టు రావలసివుంటుంది పటేల్, పట్వారీలు వ్రాసినది గిర్దావారు, గిర్దావారు వ్రాసినది తహశీల్దారుగారు, వారు వ్రాసినది కలక్టరుగారు, ఆ తరువాతదానినే మంత్రిగారు ఒప్పుకోవలసి వుంటుంది ఆ సమాచారంలో నిజంవున్నా అబద్ధం వున్నా అదే నమ్మవలసివుంటుంది చాలా గ్రామాలలో అనేకపేర్లతో ఉన్న భూములను పరిశీలించి యీ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వోద్యోగులతో. ప్రజానాయకులతో కూడిన కమిటీలను ఏర్పాటుచేయాలి పెద్ద భూస్వాముల అధీనంలోవున్న యిటువంటి భూములను తీసుకొని బీదవారికి అందించగలరని ఆశిస్తున్నాను మంత్రిగారు మంచిసలహాలు చెప్పమని కోరినారు నాకుతోచిన ఒక్కసలహా నేను చెప్పినాను ఈ అవకాశం యిచ్చిన మీకు ధన్యవాదా లర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను

*Smt T. Lakshmikanthamma (Khammam General)* Mr Speaker Sir, as there is only 5 or 6 minutes' time, I will just read out a few points.

It is good that the Revenue Minister has announced the Government's intention to complete the entire process of assignment of lands to landless poor by the end of 1959. If he does this, he will deserve his well-earned retirement in 1960.

*Mr. Speaker* Why do you ask him to retire We shall not allow that. (Laughter)

*Smt. T Lakshimikanthamma* The pace of progress in Andhra area, where the policy of free assignment of state-owned lands to landless poor was first formulated by the Prakasam Ministry in 1954 has not been quite as rapid as one would have expected In these four years only two lakhs acres against an estimated 12 lakhs acres at the disposal of the Government were distributed There are still 12 lakhs acres to be distributed in a year's time as announced by the Minister. It is no doubt true that certain complications arose in the meantime like determination of categories of land not available for assignment such as lands required for communal purposes and project affected lands etc Even so, the machinery entrusted with the responsibility for land assignment appears to be inadequate to deal with the task of such great magnitude At any rate, it will not be in a position to cope with the work within a year which is the time fixed by the Revenue Minister More effective and efficient measures have therefore to be seriously considered

Eligible persons desirous of securing the assingment of lands are required to apply to the Tahsildar in writing and the Village Patwari is required to furnish him information regarding the available lands Our ryots being illiterate and ignorant may not be in a position to take full advantage of the scheme They have also to satisfy the assigning authorities that they are poor. They may not be able to avail of the power of appeal against the decisions of the assigning athorities.

The maximum extent of land assignable to a single individual is limited to one acre wet or five acres dry. With limited extent of land available for distribution and the number of land hungry peasants being considerable, it may not be possible to increase this limit. This maximum will however be an economic unit. It will therefore be necessary to help the peasant by creating opportunities for gainful subsidiary occupations

The land available for assignment will be of various types and it would require investment by the assignee to bring them under cultivation. The more influential among the ryots will secure the better type of lands while the really poor among them will get the more

barren lands Thus, side by side with the assignment of lands, steps to help the peasants to bring the land under cultivation have aslo to be seriously devised One of the conditions for assignment is that the land assigned shall be brought under cultivation within three years If irrigation and credit facilities are not provided and other requirements of ryots are not made available, it will be difficult for the ryots to bring the land under cultivation

If the ryot is not given necessary assistance, it will result in his handing over the lands to the richer peasants contending himself with eking out his livelihood working as a farm labourer on someone else's land.

It is not known how far the measure to prevent fragmentation of lands and to bring about consolidation of holdings will affect the lands assigned under the scheme. While on the one hand the Government is anxious to eliminate fragmentation, they are creating lakhs of petty holdings

శ్రీ పి గున్నయ్య (పాతపట్నం-రిజర్వుడు) On a point of information Sir. ఇప్పుడు మనముందున్నది చాలా ప్రధానమైన విషయం. లక్ష్మీకాంతమ్మగారు తెలుగులో మాట్లాడినట్లయితే దేశంలోని స్త్రీలకు ఆదర్శంగా ఉంటుంది కాబట్టి తెలుగులో మాట్లాడమని వారికి చెప్పవలసినదిగా కోరుతున్నాను

మిస్టర్ స్పీకర్ మన దేశంలోని స్త్రీలకు ఇంగ్లీషు కూడా బాగా వచ్చునని తెలపడానికి ఆమె మాట్లాడుతున్నారు వారు మాట్లాడేది శ్రీ గున్నయ్య గారికి తెలిసినా తెలియకపోయినా అది వారికి canstitutional గా వున్న హక్కు, ఆమె నాకంటె కూడా బాగా మాట్లాడగలనని చూపించడానికి మాట్లాడుతున్నారు కాబట్టి మాట్లాడనిస్తున్నాను

శ్రీ టి లక్ష్మీకాంతమ్మ మాట్లాడడం లేదు, చదువుతున్నాను

మిస్టర్ స్పీకర్ సరే చదవండి

It would be bettr if this opporiunty is taken to give preference to joint farming societies in the matter of assignment to individuals This will be in consonance with the objective of a Co-operative Commonwealth and also with the measures proposed for the consolidation of holdings and preventing fragmentation.

The assignment of lakhs of acres in Andhra and Telangana coud be more quickly completed if the work is entrusted to a responsible body of people. Now that the Panchayat Samithis are to be constituted all over the State, this would be ideal body to take up that responsibility If necessary every Panchayat Samithi would have a separate standing committee for this purpose with power to co-opt members An appeal against the decision would be provided to the Zilla Parishats or the Collector

The advantage in entrusting the responsibility to the Panchayat Samithi will be that it will be in a better position to do justice to the really deserving peasants. It could also take interest in providing them Co-operative credit facilities and organise subsidiary industries

It is necessary that lands required for village sites are clearly demarcated and notified as the expending -village need more living space.

శ్రీ ఆర్ నారాయణరెడ్డి (భోన్‌గిరి) అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశ పెట్టిన Assignment rules ను చాలా జాగ్రత్తగా చదివాను చదివిన తరువాత నాకు తెలంగాణా ప్రాంతాన్ని గురించి ఒక ఆందోళన కలిగింది ఈరూల్సు వున్నది వున్నట్లుగా అమలు జరిగినట్లయితే ఇవి బహుశా Assignment rulesగా గాక Eviction rules గా తయారవుతాయేమోనని నా భయం

నూటికి పది ఎకరాలు గాయిరానుభూమి తప్పనిసరిగా గ్రామంలో వుండాలనే విషయం అనేకమైన చిక్కులకు కొన్ని విపరీతమైన పరిస్థితులకు దారి తీస్తుందని మనవిచేస్తున్నాను అయితే నూటికి పది ఎకరాలు గాయిరాను ప్రతి గ్రామంలో ఉండాలనేది యింతకుముందు తెలంగాణా రూల్సులోకూడా వుంది కాని అప్పుడు భూమికి సంబంధించిన సంబంధాలు వేరుగా వుండేవి దాని చరిత్రను కొంతవరకు నేను మంత్రిగారి దృష్టికి తీసుకురాదలచుకున్నాను.

దాదాపు ఒక శతాబ్దం క్రిందట నూటికి 25 భాగాలు బీడు భూములుగా వుండాలనే నిబంధన ఉండేది తరువాత పరిస్థితులు మారాయి జనసంఖ్య పెరిగింది దేశంలో వ్యవసాయ సంక్షోభం పెరిగింది ఆకారణంచేత ఆ సంఖ్యను 25 నుండి 10 కి తగ్గించారు ఈ 10 సంఖ్య దాదాపు అర్ధ శతాబ్దమునుండి మాత్రమే అమలులోనున్నది ఇప్పుడు మనం ఈ అర్ధ దశాబ్దంలో కలిగిన మార్పులేమిటో ఆలోచించాలి వీటిని దృష్టిలో పెట్టుకుని యీ విధంగా 10% వుండడం మంచిదో, కాదో మంత్రిగారు ఆలోచించవలసియున్నది బహుశా

మంత్రిగారికి తెలంగాణా ప్రాంతము వారినుండి వచ్చిన సలహాలు పొరపాటువి అయి వుంటాయని నేను తలుస్తున్నాను ఈ మధ్యకాలంలో కలిగిన ముఖ్యమైన మార్పులు ఒకటి జనసంఖ్య పెరగడం, రెండవది— భూదాహం పెరగడం, ప్రజలలో చైతన్యం అధికమైనది భూమి కావాలి కావాలి అంటున్నారు అర్ధ శతాబ్దం క్రింద అప్పటి పరిస్థితులకు అనుగుణంగా తయారు చేసిన రూలును ఇప్పటి పరిస్థితులలో అమలుచేయ బూనడం దారుణమే అవుతుంది

రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం సాగుతున్న రోజుల్లో ఒక్క కమ్యూనిస్టు పార్టీవారేగాక అన్ని పార్టీలవారూ ప్రజలకు కొన్ని వాగ్దానాలు చేయడం జరిగింది పోలీసుచర్య తరువాత, ఎలక్షన్సు సందర్భంలోను మంత్రులు భూమికి సంబంధించి కొన్ని వాగ్దానాలు చేయడం జరిగింది కొన్ని ఆపద మొక్కులు స్వయంగా మొక్కడం జరిగింది మా పార్టీవారు వాగ్దానాలు చేయలేదని కాదు మేమూ చేశాము దానితో రైతులు కొన్ని భూములను ఆక్రమించుకొని దున్నుకొనడం సాగించారు ఈనాడు 10% అనిచెప్పి వారిని ఆ భూములనుండి బేదఖలుచేయ ప్రయత్నించడం విపరీతమైన పరిస్థితి అని మనవిచేస్తున్నాను ఇది చాలా ముఖ్యమైన సమస్య అంతేకాదు మంత్రి శ్రీ రంగారెడ్డిగారు ఒకసారి హైదరాబాదు రేడియో నిలయంనుండి మాట్లాడుతూ 13 లక్షల ఎకరాల భూమిని మేము assign చేయబోతున్నాం అని చెప్పారు ఇంతవరకు వారు 13 లక్షల ఎకరాల assign చేశారో లేదోగాని మొత్తమ్మీద యిదివరకే అది assign అయివుంది రైతులు ఆయా భూముల్లో దున్నుకుంటున్నారు

ఈనాడు ఈ 10% అనే ప్రకారం రూలు అమలుజరిగితే వీరందరికీ ప్రమాదంజరిగే అవకాశముందని మనవి చేస్తున్నాను అధికార్లు వారిపైన యిదివరకు చర్యతీసుకోలేదు. వారు భూములను బాగుచేసుకున్నారు, బావులు త్రవ్వుకున్నారు, మాగాణి భూములుగా చేసుకున్నారు ఎంతోడబ్బు ఖర్చుబెట్టి ఈవిధంగా అభివృద్ధి చేసుకున్నారు దాదాపు 7, 8 సంవత్సరాలనుండి ఈ కార్యక్రమం జరుగుతున్నది ఈవిషయాన్ని ప్రభుత్వం సానుభూతితో ఆలోచించాలని మంత్రిగారిదృష్టికి తీసుకువస్తున్నాను

మరోవిషయం—ఈ గాయిరాను, బంచరాయి భూములు ఎన్నడయినా సమష్టి ప్రయోజనాలకొరకు ఉపయోగపడినవా ? అంటే—లేదు అని సమాధానం చెప్పవలసివస్తుంది ఎక్కడైనా సమష్టి ప్రయోజనాలకు వుపయోగపడే భూమివుంటే ధనికభూస్వాములు వాటిని తమ ఆధీనంలోకి తెచ్చుకుని అందులోనిగడ్డిని తమ పశువులకొరకే వినియోగించుకొనేవారు గడ్డి కావలయునంటే

ముందు దానిని జాగ్రత్తగా భూముల్లో కాపాడుకోవలసిఉంటుంది పశువులు తిరిగేచోట గడ్డిపెరగదు దానిని ప్రత్యేకంగా శ్రద్ధతో కాపాడుకోవలసి ఉంటుంది గ్రామానికి సమీపంగావుండే భూమి పశువులు నిలిచేందుకు మాత్రమే వుపయోగపడిందితప్ప యితర ప్రయోజనాలకు వుపయోగపడలేదు కనుక ఈసమస్యను సాకల్యంగా, సాభూనుతితో ఆలోచిస్తారని ఆశిస్తున్నాను

అందుచేత ఈనాడు ఆ 10% అనే నిబంధనను తీసివేయాలి సమష్టి భూమి ఇంతో, అంతో ఉండవచ్చు percentage అనేదానికి ఈనాడు ఆస్కారం లేదు నాకు తెలిసినంతవరకు భారతదేశంలో ఏరాష్ట్రంలోనూ కూడా సమష్టి మేరకు ఇంత శాతం ఉండాలనే నిబంధనలేదు దానిని తెలంగాణావరకు మాత్రమే ఎందుకు అమలు పరుస్తున్నారో నాకు అర్థంకావడంలేదు గొల్లల యొక్క సమస్యను ఒక సాకుగా తీసుకొనివచ్చి చూపిస్తున్నారేమో అనిపిస్తోంది ఈ భూములు గొల్లలకు చాలా తక్కువగా ఉపయోగపడుతున్నాయి. ఈ భూములను ఎవరు ఆకట్టుకొని ఉంటారో. వారికి డబ్బు ఇచ్చి గొల్లలు వాటిని ఉపయోగించుకొంటున్నారు ఈనాడు భూమి దున్నుకొనే బీద రైతాంగం సంఖ్య పెరిగి వ్యవసాయం సంక్షోభం ఎట్లా అభివృద్ధి చెందుతోందో అదేవిధంగా గొర్రెల సంఖ్య కూడా తగ్గిపోతోంది గుంటూరు, కృష్ణా జిల్లాలలో ఒక్క గొర్రెకూడా కనిపించకపోవడానికి కారణమేమిటి ? ఈ సమస్య గొర్రెలదా ? లేక మనుష్యులదా ? అంటే, నేను మనుష్యులకే preference ఇస్తాను గ్రామాలలోని బీదరైతులు భూములకొరకు తహతహలాడుతున్నారు "ఎవ్వరినీ evict చేయకూడదా ?" అని ప్రభుత్వం అడగవచ్చు ఈ విషయంలో నేను మంత్రివర్గం దృష్టికి ఒక్కసంగతి తీసుకొని రాదలచాను. underhand dealings తో భూములున్నవారుకూడా పట్టాలు సంపాదించి 7-8 సంవత్సరాలనుంచి సాగుచేస్తున్నారు ఇటువంటివారినందరినీ evict చేయించాలని కోరుతున్నాను ఈ rules లో వీటిని గురించి ఏమీలేదు వీరందరినీ evict చేసి 10% reserve చేయకుండా భూమిలేనివారికి పంచాలని మంత్రిగారికి మనవిచేస్తున్నాను ఈ భూములలో బావులు త్రవ్వి, వాటిని అభివృద్ధిపరిచారు వారు ఇప్పుడు వాటిని సులభంగా వదలరనికూడా మంత్రిగారికి మనవిచేస్తున్నాను పచ్చిక బీళ్ళకొరకు 10% reservation అనేది అమలుజరిపితే ఈనాడు పరిస్థితులు తీవ్రరూపం దాలుస్తాయి కాబట్టి ఈ విషయాలు చాలా సానుభూతితో ఆలోచించవలసిందిగా చెబుతున్నాను

భూమి distribution విషయంలో ఒకఎకరం మాగాణీ లేక అయిదు ఎకరాలమెట్ట ఉండాలని చెప్పారు భూములను పంచేప్పుడు, వాటిపరిస్థితిని

కూడా మనం flexible గా ఆలోచించాలి మంచిరేగడి భూమి ఇస్తున్నప్పుడు 5 ఎకరాలు (మెట్ట) ఇవ్వనక్కరలేదు ఏ 2-3 ఎకరాలో ఇస్తేచాలు మంచి మాగాణి అయితే ఒక్కఎకరం ఇవ్వడానికి బదులు అరఎకరం ఇస్తేచాలు ఎమి పంపని భూములు ఇస్తున్నప్పుడు 5 ఎకరాలకంటె ఎక్కువ ఇచ్చినా ప్రమాదంలేదు ఈ భూముల పంపిణీని 1959 వ సంవత్సరాంతానికి పూర్తిచేస్తామని చెప్పారు ఈ విషయాన్ని అధికారులకు మాత్రమే వదలి వేయడం మంచిదికాదు ఇది ఏ స్వరూపంలో ఎట్లా చేస్తే బాగుంటుందో ఆలోచించడానికి అన్ని పార్టీలతో కూడిన ఒక కమిటీని వేస్తే బాగుంటుంది ఇంతకుపూర్వం శ్రీ రంగారెడ్డిగారు రెవిన్యూ మంత్రిగా ఉన్నప్పుడు ఈ విషయాలను నేను చెప్పాను అప్పుడు firka కు ఒక కమిటీని వేసి, అందులో తమ పార్టీవారినే నింపుకొన్నారు అసెంబ్లీలో ఆ విషయం అడిగితె "మీరు తీవ్ర వాదులు, మీకు ఈ కమిటీలలో సభ్యత్వమేమి" అని అడిగారు అటువంటి పరిస్థితి మళ్లా రాకూడదని మనవిచేస్తున్నాను అన్ని పార్టీల సహకారంతోను ఈ సమస్యను చర్చించి ఒక నిర్ణయానికి వచ్చిననాడే ఈ కార్యక్రమం శాంతి యుతంగా జరుగుతుంది లేకపోతే ఎన్నో చిక్కులకు, తగాదాలకు మూల మౌతుందని మనవిచేస్తున్నాను నేను చేసిన సలహాలను మంత్రిగారు దృష్టిలో పెట్టుకొంటారని, మా తెలంగాణాకు సంబంధించిన rules పైన dogmatic గా నిలవరని ఆశిస్తూ ఇంతటితో ముగిస్తున్నాను

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి (దోర్నకల్) అధ్యక్షా! గౌరవనీయులైన రెవిన్యూ మంత్రిగారు ఈభూమి పంపిణీ rules చాలా జాగ్రత్తగా ప్రవేశ పెట్టారు కాని తెలంగాణాకు సంబంధించిన కొన్ని విషయాలు వారిదృష్టికి రాలేదు గనుక వాటిని పూర్తిగా విచారించి తగుమార్పులు చేయాలని ప్రత్యేకంగా తెలియచేస్తున్నాను ఆంధ్రలో పోరంబోకులకున్న అర్థాన్నే పొర పాటున ఇక్కడివాటికికూడా అన్వయించి, వాటిని సాగుచేయరాదని సెల విచ్చారు దీనిని పూర్తిగా మార్పుచేయాలి, లేకపోతే చాలాచిక్కులువస్తాయి. ఈ తెలంగాణా భూముల పంపిణీ విషయంలో, ఇదివరకటి చరిత్రను దృష్టిలో ఉంచుకొని వ్యవహరిస్తేనే, ఈసమస్య సమగ్రంగా పరిష్కారమౌతుంది ఇది వరలో రెవిన్యూ firkas కు అనధికార సలహాసంఘాలను ఏర్పాటుచేసి, వాటి సలహాప్రకారం కొంతభూమిని పంచడం జరిగింది ఇప్పుడు కనీసం ఒక Revenue Area కు ఒక అనధికార సంఘాన్ని వేసి వారి సలహాప్రకారం ఈ పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగించవలసిందని మనవిచేస్తున్నాను

ఈభూముల పంపిణీలో ఒకఎకరా తరి, అయిదెకరాల కుష్కికి మించి ఈయకూడదని ఒక rule ఏర్పాటు చేశారు ఈ rule ను కచ్చితంగా చూస్తే

కొన్ని చిక్కులు వస్తాయి బీదప్రజానీకం, ముఖ్యంగా హరిజనులు ఎంతో కష్ట పడి బాగుచేసి, సేద్యంలోకి తీసుకొనివచ్చారు కొంతమందివద్ద 2 ఎకరాల తరి, 10 ఎకరాల కుష్కీ ఉన్న పరిస్థితులున్నాయి కాబట్టి మొదటినుంచి కష్టపడి సేద్యంలోకి తెచ్చినవారి విషయంలో 1 ఎకరా తరి, 5 ఎకరాల కుష్కీ అనే rule ను కచ్చితంగా అమలుపరచకూడదని మనవిచేస్తున్నాను ఈపంపిణీలో తరిభూమిని Deputy Collector, కుష్కీ భూమిని Thasildar తనిఖీచేయాలని అన్నారు దీనిలోగల అర్థం నాకు బోధపడటం లేదు తరి, కుష్కీ భూములపై తాసిల్దారునకే పూర్తి అధికారాలు ఇవ్వవలసిందని నేను మనవి చేస్తున్నాను Forest భూములను 1949 సంవత్సరంలో legal గాకాని, illegal గా కాని ఆక్రమించుకొని సాగుచేస్తున్న వారికే, ఈ 1 ఎకరా, 5 ఎకరాల నిబంధన లేకుండా పట్టాలివ్వాలని మనవి చేస్తున్నాను ఈ పంపిణి కార్యక్రమాన్ని 1959 వ సంవత్సరం ఆఖరుకు పూర్తిచేస్తామని చెప్పినందుకు చాలాసంతోషం

భూములపంపిణి కార్యక్రమం నిర్ణయమైన తరువాత, ఈ శాసనాన్ని ఉల్లంఘించి భూములను ఆక్రమించేవారిని శిక్షించడానికి డిప్యూటీకలెక్టరుకు అధికారాలు ఇస్తూ "పీనలైజింగ్ శెక్షన్సు" ఏవిధంగా పెట్టిన బాగుంటుందో ఆలోచించవలసిందని మనవి చేస్తున్నాను

ముఖ్యంగా వరంగల్లుజిల్లాలో నర్సంపేట ములుగు తాలూకాలలో షికారుభూములు వున్నాయి దానికి సంబంధించినంతవరకు కొన్నిచిక్కులు వున్నాయి లోగడ లావునీ కమిటీలుఏర్పడినప్పుడు, ఆభూములను పంపిణీ చేయ కూడదని ఒక శాసనంకూడ చేయడంజరిగింది నర్సంపేట చెరువుక్రింద సాగయ్యే 12 వేల ఎకరాల భూమిలో 4 వేల ఎకరాలవరకు ఈ షికారుభూములకు సంబంధించివున్నది ఆభూములను సాగుచేసేవారందరు కోయలు మొదలైన వాళ్ళు ఎకరం, రెండు, మూడుచొప్పున తీసుకొని, వాళ్ళు వ్యవసాయంచేస్తూ ఆభూములను బాగుచేశారు అన్నివిధాల ఆభూములను అభివృద్ధి చేసుకొని వారు అనుభవిస్తున్నారు కాబట్టి, కనీసము ఈ కోయలకు సంబంధించినంతవర కైనా, ఈ క్రొత్తచట్టం అమలు కాకుండాచేసి, వారి స్వాధీనంలో ఉన్న భూములకు పట్టాలు యివ్వాలని మనవిచేస్తున్నాను ఎందుచేతనంటే ఆభూములు యింతవరకు పంపిణీకాలేదు కాబట్టి, క్రొత్తపద్ధతిప్రకారం ఎకరం, ఐదు ఎకరాలు అనే నిబంధనలు రిజిడ్ గా అమలు కాకుండాచూస్తే చాలాబాగుం టుంది లేకపోతే చాలచిక్కులను ప్రభుత్వం ఎదుర్కోవలసి వస్తుంది ఇక **tank wetlands** వున్నాయి ఆ భూములలో కొన్నిచెరువులు నిండిపోయినప్ప టికి, మునగకుండాఉండే భూములు ఉన్నాయి అటువంటి భూముల పంపిణీ కూడ జరిగితే బాగుంటుంది అటువంటి భూములవివరాలు తీసుకొని వాటికి

పట్టాలుయిచ్చే ఏర్పాట్లుచేస్తే బాగుంటుంది ఫారెస్టు భూములకు సంబంధించి, లీగలుగాగాని, ఇల్లీగలుగా గాని ఎవరైనా తీసుకొని వ్యవసాయం చేస్తున్నట్లయితే అట్టివారికి పట్టాలుయివ్వమని లోగడ ఒకఆర్డరు జారీచేశారు అట్టిభూములకు ఈ చట్టం వర్తించేటప్పుడు, ఎవరిస్వాధీనంలో ఉన్నభూములకు వారికే పట్టాలు యిచ్చేటట్లు చూడవలసినదిగా మనవిచేస్తున్నాను ఈమధ్యనె forest మంత్రి గారు ఒకఆర్డరును జారీచేశారు దానిప్రకారం గతసంవత్సరంవరకు, ఎవరి స్వాధీనంలో అటవీభూములు ఉన్నాయో, వాళ్ళకే ఆభూములు వర్తిస్తాయి అన్నట్లుగా మంత్రిగారు సెలవిచ్చారు ఇందులో ద్వంద్వార్థం గోచరిస్తోంది 1949 సంవత్సరంలోనే, బాగావిచారించి, యీనిర్ణయం తీసుకోబడ్డది కాబట్టి 1951 సంవత్సరంనుంచి ఎవరిస్వాధీనంలోఉంటే, వారికే పట్టాలుయిచ్చేటట్లు చూడవలసినదిగా కోరుతున్నాను

ఈభూములు ముఖ్యంగా హరిజనులు, తదితర వెనుకబడిన జాతులవారి చేతులలోఉన్నాయి గాబట్టి వారికేతప్పకుండా పట్టాలుయివ్వడం సమంజసమని మనవిచెస్తున్నాను ఈ భూముల పంపకాల విషయంలో అనధికారసంఘాలను ఏర్పాటుచేసి తాలూకాకు ఒక్కొక్క కమిటీ చొప్పున వేసి పంపకం ఏర్పాట్లు జరిపిస్తే బాగుంటుందని మనవిచేస్తూ, ఈ అవకాశం యిచ్చినందులకు అధ్యక్షా, మీకు నా ధన్యవాదములు

శ్రీ యం యస్ రాజలింగం (చిలంచెర్ల) అధ్యక్షా, ఈ లాండు రివైజ్డు అసైన్‌మెంటు పాలసీ విషయంలో రూల్సు తయారుచేసే ముందు, ఆసెంబ్లీ ఎదుటపెట్టి, వారి అభిప్రాయాలను గ్రహించడం అన్నే పద్ధతి చాల బాగున్నది అందుకు రెవిన్యూ మంత్రిగార్ని అభినందిస్తున్నాను ఇదే పద్ధతి మిగిలిన అన్ని విషయాలలోకూడ అవలంబిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను క్లాజు (1) లో పోరంబోకుకు సంబంధించిన విషయం ఉన్నది దానిని తిరిగి పునర్విచారణ చేయవలసిన అవసరం ఉన్నట్లు నేను భావిస్తున్నాను

Clause (1) లో (2) లో "An extent equal to atleast 10 per cent of the total cultivable area in a village shall be set apart as grazing lands for cattle "అనేది కొంచెం flexible చేయాలని నేను అనుకొంటున్నాను ఎందుచేతనంటే ప్రజలు అన్ని పార్టీల సహకారముతో గ్రేజింగు లాండ్సు దున్నుకొంటున్న పరిస్థితులు ఉన్నాయి నా నియోజకవర్గం చిల్లంచెర్లలో, ఇటువంటి సాముదాయక భూములలో ఒక అంగుళంకూడ వదలిపెట్టకుండా దున్నుకుంటున్నారని చెప్పినపుడు ఆశ్చర్యపడవలసి వచ్చింది అటువంటి సందర్భాలు వస్తాయి కాబట్టే ఆ క్లాజు చివర normaly అనే పదం చేర్చి flexible చేసినట్లయితే బాగుంటుంది తరువాత, జనం పెరుగుతున్నారు కాబట్టి నూటికి

10 వంతుల **communal lands** ఉంచకూడదు అనేదానితో నేను ఏకీభవించడం లేదు. ఇప్పుడు జనం పెరుగుతున్నారు కాబట్టి ఆ 10% భూమి దున్నుకోవడానికి యివ్వమంటున్నారు. అలా యిచ్చిన తరువాత యింకా జనం పెరుగుతే అప్పుడు ఏమి చేస్తారు? సమస్య అప్పుడు అలాగే ఉండిపోవలసి వస్తుంది. జనాభాకు భూమికి సంబంధించి లేదు. జనాభా సమస్యను పరిష్కరించడానికి అది సొల్యూషన్ కాదు. ఇండస్ట్రియలైజేషన్, ఇంటెన్సివ్ కల్టివేషన్ జనాభా సమస్యను పరిష్కరించడానికి ఉపయోగపడుతుంది కాని, ఈ 10% శాతం భూమి యిచ్చినందువల్ల ఆ సమస్య పరిష్కారమే కాదు. ఈ విషయము ముఖ్యంగా రామనారాయణరెడ్డిగారికి సమాధానంగా చెబుతున్నాను. తరువాత రూలు 15 లో ఈ విధంగా ఉన్నది.

"Lands so included in the prohibitory order books shall not be assignable except under the orders of the District Collector" అని వుంది.

ఈ క్లాజువల్ల ప్రతిదానిలో జిల్లాకలెక్టరుకు డిస్క్రిషన్ యిచ్చినట్లయితే, అనవసరంగా దానినిసాగదీయడానికి, కాలయాపన జరగడానికి అవకాశం ఏర్పడుతుంది. ప్రజాస్వామికంలో ప్రతిదీ సాగదీయడానికి అవకాశం ఏర్పడుతుంది. కాబట్టి, దీని విషయం ఆలోచించమని కోరుతున్నాను.

"Eviction should not be effected if the present occupants are landless poor persons till such time as the lists are finally made on the land concerned fall under (1) or other prohibitory categories mentioned above" అనివుంది.

లిష్టులు ఫైనలైజు అయినంతమాత్రాన, ఎవిక్షన్‌కు అవకాశం యివ్వకుండా, ప్రభుత్వం వాటిని స్క్రూటిని చేయడానికి తీసుకొంటే బాగుంటుంది. ఎందుచేతనంటే అనేక వ్యవహారాలలో అన్యాయాలు జరిగాయి. వెనుక లావుని కమిటీలు పంపకాలు జరిపినప్పుడు, ఏవైతే జరుగకూడదో అవి జరిగాయి, అవన్నీ పరిశీలించేదాకా మనం కొన్ని స్పష్టమైన నిర్ణయాలు చేయలేమని నేను అనుకొంటున్నాను.

"A minimum of 10 percent of the cultivable area in the village should be reserved as *Gyrone*" అని ఒక క్లాజు ఉన్నది.

మినిమమ్ ఉండాలనేదానిలో భేదాభిప్రాయాలు లేవు. అలా ఉండాలి అనేవారిలో నేనుకూడ ఒకణ్ణి. కాని వాటిని రీసర్వేచేయవలసి ఉంటుందని నా ఉద్దేశం. కొన్నిచోట్ల పట్వారీలు, స్థానిక అధికార్లు కలిసి 10% మించి

భూమిని అక్రమించుకోవడం జరిగింది అందువల్ల రీసర్వే చేయాలని కోరు తున్నాను తరువాత రూలు 3 లో ex-toddy tapers కు కూడా ఇవ్వవచ్చునని ఉన్నది 'Ex' అని ఎందుకు అనవలసి వచ్చినదో, దాని అర్థం ఏమిటో నాకు తెలియలేదు (హర్షం) దానిని స్పష్టీకరిస్తే బాగుంటుంది.

*Mr Speaker* In those areas, where there is prohibition they become ex tappers

శ్రీ యం యస్ రాజలింగం అది క్రైటీరియన్ అయితే నాకు అభ్యంతరం లేదు తరువాత రూలు 5 లో

"The maximum extent of land which may be assigned to a single individual shall be limited to one acre wet or five acres dry" అని వుంది

అలా ఈక్వల్ గా ఇచ్చేటప్పుడు ప్రాంతీయతను దృష్టిలో పెట్టుకొని ఈయ వలసి ఉంటుందేమో అనుకొంటాను బహుశ నిజామాబాదు, కృష్ణా డెల్టా భూములలో అటువంటి తేడా కనిపించకపోవచ్చు మిగతా చోట్ల పెద్ద తేడా రావచ్చునని నా ఉద్దేశము దానిని కూడా మరల ఒకసారి పరిశీలించాలని కోరుతున్నాను

ప్రభుత్వం "రాజకీయ బాధితులకు కొన్ని భూములు యివ్వాలని ఆలో చిస్తున్నాం" మని అన్నారు ఇవ్వాలనేది ప్రభుత్వం యొక్క పోలసీ అయినట్లయితే Backward Classes తో పాటు, రాజకీయ బాధితులకు యివ్వవచ్చునని ఒక క్లాజు చెప్పినట్లయితే సరిపోతుందని అభిప్రాయపడుతున్నాను తరువాత డిప్యూటీ కలెక్టరుకు wet land, తహశీల్దారుకు dry land విషయంలో అధికారం యిచ్చారు అన్యాయం జరిగినప్పుడు అప్పీలులో సరిజూచేందుకు అవకాశం యిస్తే బాగుం టుందని నేను అనుకొంటున్నాను

Distribution చేయడానికి కమిటీలను ఏర్పాటుచేసే విషయంలో నేను వ్యతిరేకంగా ఉన్నాను వీలైనంతవరకు administrative authorities స్టేటు మెంటులను తయారుచేసి పంపకం చేయాలి వారు ఎక్కడైనా పొరపాటు చేస్తే, as legislature members, as members of the Congress organization, ప్రభుత్వ దృష్టిని ఆకర్షించవచ్చును సరిదిద్దవచ్చును ఆ పద్ధతి బాగుం టుంది కమిటీలను పెట్టడంవల్ల చాలా చిక్కులకు గురి అవుతామని అనుకుం టున్నాను బీదవారికి పంపకం జరగాలని అనుకున్నప్పుడు ఎక్కడైతే vested

interests ఎ ఉండకూడని శక్తులకు ఎక్కువ ప్రాబల్యం ఉంటుందో అక్కడే అన్యాయం జరుగుతూ వచ్చింది భూములున్నవారికే భూములు ఇవ్వబడ్డాయి మానికొండ తాలూకాలో నా నియోజకవర్గంలో భూములున్నవారికే భూములు ఇచ్చిన ఘట్టాలు ఎక్కువగా ఉన్నాయి వీటినన్నింటిని పరిశీలించి ఈ రూల్సును revise చేయవలసిఉంటుందని మనవిచేస్తూ ఇంతటితో విరమిస్తున్నాను

శ్రీ ఎన్ పెద్దన్న (ఖమ్మం-రిజర్వుడ్) అధ్యక్షా, బంచెరాయి, పోరంబోకులను ఆక్రమించుకున్నవారినుండి తిరిగి తీసుకొని, బీదవారికి ఇవ్వడానికి వీలుంటుంది అని వారికి ఉపయోగంగా ఉంటుందనే ఉద్దేశంతో మంత్రిగారు ఈ assignment rules ప్రవేశపెట్టి ఉండవచ్చును ఈ రూల్సువల్ల పేదవారికి ఎక్కువ ఉపయోగం ఉండదనే నా అభిప్రాయం గ్రామాలలో హరిజనులు ఒకళ్ళపేరుమీదనే భూమిని పెట్టుకుని పదిమంది ఎవరిదివారు సాగుచేసుకుంటుంటారు పేరుమాత్రం వారిలో పెద్దహరిజనుడి పేరే ఉంటుంది అతని పేరుక్రిందనే 50, 60 ఎకరాల మెట్ట, తరి ఉంటుంది చేసుకోవడం మిగతా వారందరూ చేసుకుంటుంటారు ఇట్టి పరిస్థితులలో ఒకఎకరం తరి, ఐదు ఎకరాల మెట్ట మాత్రమే ఇవ్వాలంటే అతనిపేరనవున్న మిగతాది ఊడబెరుక్కుంటారు మిగతావారికి అన్యాయం జరుగుతుంది అదీకాక 10% భూములు పశుగ్రాసంకోసం ఉండాలని చెప్పారు ఈరకమైన నిబంధన పశువులకు ఉపయోగపడదు, హరిజనులకు ఉపయోగపడదు, పేదవారికెవ్వరికి ఉపయోగపడదని పెద్దవారి చేతిల్లోనికి మాత్రమే ఈభూమి పోతుందని మనవిచేస్తున్నాను అందుచేత 10% వరకు grazing lands ఉండాలన్న నియమాన్ని ఏ 5% కో తగ్గిస్తే బాగుంటుంది పశుగ్రాసానికి ప్రత్యేకం కొంతభూమి కేటాయించడం పేదవారికి ఆభూమి దక్కకుండా పెద్దవారు ఆక్రమించుకోడానికి సాకుగా మాత్రమే ఉపయోగపడుతుంది పెద్దవారికి ఏరకంగా ఉపయోగపడుతుందో ఉదాహరణ చెబుతాను ఖమ్మంతాలూకా తానాపురం గ్రామంలో ధనిక భూస్వామి ఉన్నాడు అతనికి దాదాపు 700, 800 ఎకరాలభూమి ఉన్నది 90 ఎకరాల పోరంబోకుకు వాలేరునుపెట్టి— మంత్రిగారు నోట్ చేసుకుంటే మంచిది అనుకుంటాను

శ్రీ కె వెంకటరావు శాసనసభ individual cases కోసము కాదు మొదటనే మనవిచేశాను. అలాంటి cases ఉంటే చీటీవ్రాసి పంపవచ్చును

మిస్టర్ స్పీకర్ ఇక్కడ మరల చదివింపులు అక్కరలేదు అటువంటివారున్నారు సరే, ఉపన్యాసము కానివ్వండి

శ్రీ ఎన్ పెద్దన్న అల్లాగే వ్రాసి పంపిస్తాను చర్మములను శుద్ధిచేసుకొడానికి, తంగేడుకట్టెలకోసము ప్రతిదినం హరిజనులు అక్కడకు పోవాలి సీతగాణ్ణివేసి ఈమధ్య ఆరునెలల ఉద్యోగం ఎగగొట్టిన బాపతుఅది అందులోనికి ఎవరిని అడుగుపెట్టనివ్వడు, పశువులను రానివ్వడు ఏనాటినుంచో ఆక్రమించుకున్నాడు పేరుకూడా వ్రాసి ఇస్తాను

మిస్టర్ స్పీకర్ పేరువ్రాసి ఇవ్వండి

శ్రీ ఎన్ పెద్దన్న నేను చెప్పేది ఏమంటే పశుగ్రాసానికి మినహాయించిన భూమి పెద్ద భూస్వాములకు ఉపయోగపడుతుందేకాని హరిజనులకు గాని, పేదవారికికాని ఉపయోగపడదని దరఖాస్తు పెట్టాలంటే తాసిల్దారుకు పెట్టాలి తాసిల్దారు దరఖాస్తును రివెన్యూ ఇనస్పెక్టరుకు పంపుతాడు రివెన్యూ ఇనస్పెక్టరు పట్వారీకి పంపుతాడు పట్వారీ పెద్ద భూస్వాముల అదుపాజ్ఞలలో ఉంటాడు లేకపోతే వారికి గత్యంతరంలేదు పశుగ్రాసానికి మినహాయించేది 10% బదులు ఏ 2%, 3% ఉండేటట్లు చేస్తే బాగుంటుందని అభిప్రాయ పడుతున్నారు

శ్రీ ఎమ్ పోతరాజు (నరసపట్నం - రిజర్వుడ్) అధ్యక్షా, రివెన్యూ మంత్రిగారు ప్రవేశపెట్టిన అసైన్‌మెంట్ రూల్సును నేను బలపరుస్తున్నాను అయితే ఒక విషయం మనవిచేస్తున్నాను విశాఖపట్టణం జిల్లాలో బంజరు భూములు, పోరంబోకులు చాలా ఉన్నాయి ప్రాజెక్టుల క్రింద చెరువులుక్రింద కూడా చాలా ఉన్నాయి అవి అనవసరంగా ఉండిపోతున్నాయి ప్రాజెక్టుల క్రింద కాలువలు వస్తున్నప్పుడు చెరువులు అనవసరం కాబట్టి చెరువుక్రింద భూములను హరిజనులకో పేదరైతులకో ఇప్పించాలని ప్రార్థిస్తున్నాను అయిదారు సంవత్సరాలబట్టి దున్నుకుంటున్న భూములనుండి హరిజనులు ప్రభుత్వ కరణాలవల్ల తొలగించబడ్డారు వాటినికూడా తిరిగి వారికి ఇప్పించాలని కోరుతున్నాను 1921-22 వ సంవత్సరంలో నాన్ కో ఆపరేషన్ ఉద్యమంలో ప్రవేశించి అనేక శిక్షలను అనుభవించిన రాజకీయ ఖైదీలకు ఇప్పటికీ లిస్టులో పేర్లులేవు— అట్టివారికికూడా ప్రభుత్వం బంజరు భూములను ఇప్పించాలని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ ఎమ్ శాయలు (పరకాల్ - రిజర్వుడు) : అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన అసైన్‌మెంటు రూల్సును బలపరుస్తూ కొన్ని విషయాలను తమ దృష్టికి తీసుకువస్తున్నాను 33 లక్షల ఎకరాలభూమి ఉన్నదని మొన్ననే పత్రికా ప్రకటనచేశారు తెలంగాణాలో 20 లక్షల 63 వేల ఎకరాల భూమి ఉన్నదని వారు సెలవిచ్చారు ఈ భూములు ఏ రూపంలో ఉన్నాయి ఏక

ఖండంగా ఉన్నాయా ఒకేనంబరులో ఉన్నాయా, లేక చిన్న గుంటలుగా ఉన్నాయా అన్నది తెలియదు మంత్రిగారు కాగితాలమీద లెక్కలనుబట్టి చెప్పిఉంటారు మేము చూచినంతవరకు ఎక్కడా ఒకేఖండంగా ఉండవు ఊరి నాలుగు ప్రక్కలా ఉంటాయి, పట్టాదారులమధ్యనో, రైతులను ఆనుకునో ఉంటాయి అటువంటిదానిని పశుగ్రాసానికి వినియోగిస్తామంటే ఎంతవరకు పశువులకు ఉపయోగిస్తుందన్నది విషయం, తెలంగాణాలో వెనుక ఒకరకమైన పంపిణీ విధానాన్ని ప్రవేశపెట్టారు మొన్ననే అగస్టులో మరొక సర్క్యులర్ జారీచేశారు మెదక్ జిల్లావారిది వ్యతిరేక అభిప్రాయం అన్నారు అంటే మెదక్ జిల్లా గ్రామాల విషయం సరిగ్గాతెలియదు అనుకుంటాను ఒక్కజిల్లా వారి అభిప్రాయంవల్లనె మంత్రిగారు 10% భూములు కేటాయించాలనే విధానం అవలంబించేబదులు మిగతాజిల్లావారి అభిప్రాయంకూడా తెలుసుకుని చేస్తే బాగుండేది తెలంగాణాలో ఉండే గజిటిలు మార్చబడుతాయి అన్నారు

నాకు తెలిసినంతవరకు రాజకీయ పోరాటము 1946-47 లో హైద్రాబాద్‌లో ప్రారంభమైనది అప్పుడు ఏ భూములు వున్నవి? ఇప్పుడు ఏ భూములు వున్నవి? ఏ భూములు పట్టాలు అయినవి? లావుని కమిటీ ఎవరికి పట్టాలు చేసి యిచ్చినది? 14 వ నెంబరు గస్తీ క్రింద పట్టాలు అయిన భూములు అన్నీ cancel అవడము అవసరమని నేను భావిస్తున్నాను గస్తీని ఒప్పుకోనప్పుడు పట్టాలు అయిన భూములు ఎట్లా వుంటాయి? పట్టాలు అయిన భూములను కూడ cancel చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను దేశమంతటికి rules కావాలి చట్టము కావాలి నూటికి 10 గ్రామాలు భూములున్నవి వున్నవి, రోడ్లు తప్ప భూములులేవని మిగతా మిత్రులు చెపుతూవుంటే 10 ఎకరాలు మినహాయింపు శాసనములో పెట్టడము మంచిగాలేదని నేను భావిస్తున్నాను తెలంగాణాలో సెంటుభూమి కూడా లేనిగ్రామాలు చాలా వున్నవి పూర్వము రాజుగారి గ్రామాలు, జాగీర్‌దార్ల గ్రామాలు వున్నవి గ్రామాల్లో పేద రైతులున్నారు. వారికి పశువులున్నవి వారి పశువులు ఎట్లా బ్రతుకుతున్నవి? మా గ్రామములో 15 వేల ఎకరాల్ల భూవిస్తీర్ణము వుంటే ఇటువంటి భూమి 1 సెంటు కూడ లేదు చెరువు వుంటే కట్టకు ఒక గజమువరకు పట్టాలు చేసు కొన్నారు. పశువులకు వేరే భూములు తీయవద్దనికాదు ఇన్నాళ్ళనుంచి పశువులు ఎట్లా జీవిస్తున్నవి? ఊరికి నలుప్రక్కలావున్న పోరంబోకు భూములు పశువుల గ్రాసానికి అంటే దాని చుట్టుప్రక్కల పట్టాలు కలిగిన భూములు వుంటాయి. దారి వుండదు అది అక్కడవున్న రైతులకు ఉపయోగపడుతుంది కాని ఇతరులకు ఉపయోగపడదు ఒకే నంబరు భూమి పంపిణీ చేయబడి ఒక భాగము పదేళ్ళు, పట్వారీలు తమ స్వార్థానికి అక్టేపెట్టుకొని పట్టా చేసు

కొంటారు మిగిలినది ప్రక్కనున్న రైతు తీసుకొంటూవుంటే అది అన్యాయమని అంటున్నారు మంత్రిగారు ఆలోచిస్తారని మనవిచేస్తున్నాను ఉదాహరణకు మా గారం గ్రామం వుంది 400 ఎకరాలు ఒకే నంబరు కలిగిన భూమి లావనీ committee క్రింద 160 ఎకరాలు పట్టా అయింది మిగిలిన భూమి బీద హరిజనులకు పట్టా కాకుండా ఉంది 30 సంవత్సరములక్రితం కాళీ భూములను level చేసుకొని ఇళ్ళు కట్టుకొనమని యిచ్చారు బావులు త్రవ్వుకొని ఇళ్ళు కట్టుకొన్నారు వాటిని abolish చేస్తామనడం న్యాయముకాదు అప్పుడుకూడ గవర్నమెంటు ప్రజలకొరకువుంది పోయిన గవర్నమెంటుకు వ్యతిరేకముగా చేయడము నాకుమాత్రము విచారకరముగా వుందని మనవిచేస్తూ విరమిస్తున్నాను

శ్రీ ఉప్పల మల్సూర్ (సూర్యాపేట-రిజర్వుడ్) అధ్యక్షా, నిన్న ఈవేళ land assignment మీద మనశాసనసభలో చర్చ జరుగుతూంది దీనికి తుదిస్వరూపము యివ్వాలని మంత్రిగారు చెబుతూ ఈ Rules ను ప్రవేశపెట్టారు కమిటీలనువేసి ఆకమిటీలు ఇచ్చిన సలహాలకు గౌరవసభ్యులు చెప్పినసలహాలను క్రోడీకరించి ఒకఅభిప్రాయానికి రావడం మంచిది అప్పుడు వాటిని ప్రకటించడము మంచిదికాని ఇప్పుడు అమలులోపెట్టడము, దీనికి తుదిస్వరూపము యివ్వడము సాధ్యముకాదు బీదప్రజలు దున్నుకొన్న బంచరాయి భూములనుంచి బేదఖలు చేయడముకాని ఈభూములనుంచి తొలగించడముగాని ఈ rules వల్ల సాధ్యమవుతుందా అంటే అదికాదు ఈ rules ను 1959 వరకు ఆపుచేసివుంచుట మంచిది ఈ rules ను అట్లానే అమలుచేసినట్లయితే కలుగుతున్న నష్టము ఏవిధముగా ఉంటుందో ఆలోచించాలి 15 సంవత్సరములనుంచి తెలంగాణాలో బంచరాయిభూములు దున్నుకొన్నవారికి పట్టాలు దొరుకుతవా దొరకవా అని తోచుచున్నది వారివద్దఉన్న భూమిని తీసుకొనవలెనని ఈ rules లో వుంది ఇది పెద్దప్రమాదమని చెప్పకతప్పదు ఈనాటి rules ప్రకారము పట్టాలు యిచ్చిన భూములనుంచికూడ తొలగించవలసి వస్తున్నది మా సూర్యాపేట తాలూకాలో 5 వేల ఎకరాలు భూమి ఈవిధముగా సేద్యముచేశారు 40 సంవత్సరములక్రితము హైదరాబాద్ ప్రభుత్వం ordinance లు చేసి కొన్ని మినహాయింపులు చేసింది ఆప్రకారము 2 వేల ఎకరాలు certify చేయబడ్డవి ఇవికూడ ఈ rules వలన పోయే ప్రమాదమువుంది హరిజనులకు, భూములు లేనివారికి గతప్రభుత్వము ఏ అవకాశములుయిచ్చినదో పరిశీలించి వారి అభిప్రాయములను అమలుచేయుట మంచిదని భావిస్తున్నాను

ఈనాటివరకు, తాసీలునుంచి సర్టిఫికేట్ పొందిన భూమి— రెండువేల ఎకరాలు— బంచరాయి, పోరంబోకులు, యిందులోనుంచి మినహాయించా

లంటే సాధ్యంకాకుండా ఉన్నది వారిని తొలగించే ప్రమాదం ఉన్నది నూటికి 10 ఎకరాలు భూమి ఉంచాలంటే, ఇటువంటి భూమి ఏ ఏ గ్రామాలలో ఉన్నది? మా తాలూకాలో జన్నారెడ్డి, ప్రతాపరెడ్డి అనేవారికి చాల భూమి ఉన్నది ఆ ప్రాంతంలో దాదాపు 34 గ్రామాలలో ఒక కుంట భూమి కూడ వేరుగా యిటువంటిది లేదు ఆ గ్రామాలలో ఈ 10% రూలు ఎందుకు వర్తింప చేయుటలేదు? ఆ గ్రామాలలొ ఉన్న బీదప్రజల పశువులు ఎక్కడ మేస్తున్నాయి? అక్కడ భూమి ఎవరి చేతుల్లో ఉన్నది? ఎవరికి ఉపయోగపడుతున్నది? సూర్యాపేట తాలూకా తొండ గ్రామంలో సీతారామారావుఅనేవారున్నారు చుట్టుప్రక్కల నాలుగు గ్రామాలకు పట్వారి ఆయన చేతుల్లో 150 ఎకరాల బంచరాయి భూమిని పెట్టుకొని స్వంతానికి ఉపయోగించుకొంటున్నాడు తన పసువులను మేపుకొంటున్నాడు గత 15 సంవత్సరాలనుంచి సేద్యం చేస్తు న్నారు కాంగ్రెసు పరిపాలన వచ్చి 10 సంవత్సరాలయినది రంగారెడ్డిగారు మంత్రిగా వచ్చినప్పటినుంచికూడ, ఈ 10% భూమి యివ్వాలని ప్రకటించినా, ఆ పట్వారిని ఆ 150 ఎకరాలనుంచి ఎందుకు తొలగించలేకపోయారు? తొల గించే ప్రయత్నం ఎందుకు చేయలేదు? దానికి ప్రక్కన ఉన్న ఈటూరు అనే గ్రామంలో ఒక హరిజన బీద కుటుంబీకుడు కాలవగట్టున పశువులుపోయి మేయు టకు వీలులేని రెండు గుంటలు భూమిని చేసుకుంటూంటే, అతను పండించిన పంటను జప్తుచేసి గల్లాలో పోసుకొనుటకు ప్రభుత్వానికి అవకాశం వుందిగాని, ఆ 150 ఎకరాలనుంచి ఆపట్వారిని తొలగించడానికి ఎందుకు వీలులేకపోయింది? భూస్వాములనుంచి, జమీందారులనుంచి ఆవిధంగావున్న భూమిని తీసుకొని పశువులమేతకు కేటాయించడం, బీదప్రజలకు యివ్వడం యీ పదిసంవత్సరాల నుండి ప్రభుత్వం చేసినట్లయితే యిప్పుడు ఈసమస్య ఉండేదికాదు అటువంటి భూస్వాములవద్ద ఉన్నభూమిని తీసుకొనకుండా, బీదలు చేసుకొనేభూమిని తీసు కొనుటకు రూల్సుచేయడం మంచిదికాదు ఇక్కడ ప్రభుత్వంలోవున్న నాయ కులు యీ బెంచీలమీదకూర్చొని చట్టాలు చేస్తారు అక్కడ గ్రామాలలో చూస్తే మీ కాంగ్రెసునాయకులే కరపత్రాలువేసి ప్రజలను రక్షించడానికంటూ మభ్యపెడుతూ అక్కడ అపనులు చేస్తున్నారు అక్కడ జరిగేవ్యవహారం యీ ప్రభుత్వమునకు తెలియదా? రిపోర్ట్సు రావడంలేదా? రాకపోతే రిపోర్ట్సు తెప్పించి జాగ్రత్తగా పరిశీలించి ఈరూల్సుచేయాలని, అంతవరకు అమలు పెట్ట కూడదని నాఅభిప్రాయము

**శ్రీ పి వి నరసింహారావు (మంథని)** అధ్యక్షా, మనిషి—తన భుక్తికి, సౌఖ్యమునకు, ఒకవైపు ప్రకృతితో, యింకొకవైపు భూమితో, మరొకవైపు పశువులతో పోటీపడవలసిన పరిస్థితి ఈనాడు ఏర్పడింది నైజామ్ కాలములో

గాయారా భూమి 10% తప్పనిసరిగాఉండాలనే నిబంధన ఖచ్చితంగా అమలు జరుపబడినది కాని అసాధారణ పరిస్థితులలో యిప్పుడే మిత్రులు రావి నారాయణరెడ్డిగారు చెప్పినట్లు కొందరు రాజకీయ నాయకులు అన్నిపార్టీలకు చెందినవారు, ప్రోత్సహించుటవల్లనే— అన్ని శాసనాలను ఉల్లంఘించినట్లు ఈ నిబంధనను ఉల్లంఘించి బంచరాయీలను విరివిగా దున్నుకొనమని చెప్పడం, వారుదున్నుకోవడం, దాదాపు 10 సంవత్సరములనుంచి అవిచ్ఛిన్నంగా జరుగుతున్నది ఈ పది సంవత్సరాలుగా జరుగుతున్న పొరపాటును ఈనాడైనా దిద్దుకొని, సరైన పద్ధతిలో ఈ వ్యవహారము నడుపుకొనుట అవసరమనిప్రభుత్వం గుర్తించినందుకు వారిని అభినందించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది ఇది ఒక unpopular step కావచ్చును ఈ నిబంధనలు అమలు జరుపవలెనంటే కొందరిని అసంతృప్తిపాలు చేయవలసి రావచ్చు కొందరికి కష్టాలుకలుగవచ్చు కాని ఆ అసంతృప్తిగాని, కష్టములుగాని వీలైనంతవరకు తగ్గించి, ఈనాడు భూమిని శాస్త్రీయంగా ఏవిధంగా ఉంచవలెనో, soil erosion మొదలైన ప్రమాదాలనుంచి ఏవిధంగా తప్పించుకొనవలెనో, మన సంపదను ఏవిధంగా ఉపయోగించుకొనవలెనో ఈ విషయాలన్నీ ఆలోచించి తగిన చర్యలు తీసుకొనుట అవసరమని భావిస్తున్నాను పశువులతో పోటీపడి అవి నిలవటానికి స్థానములేకుండచేసి ఒక్కొక్క సెంటును దున్నుకొన్నంత మాత్రాన భూమి సమస్య, భూమి తృష్ణ తీరుతుందంటే నేనుకూడ ఈ విమర్శలకు ఒప్పుకునేవాడిని కాని ఈ 10% బంచరాయీ దున్నుకొన్నంత మాత్రాన భూసమస్య భూ తృష్ణ తీరదు ఆ సమస్య అట్లాగే ఉంటుంది, అంతేగాక మరికొన్ని సమస్యలు కొనుక్కొన్నవారము అవుతాము, అదేమీ లాభంలేదు అందువలన ఈ నిబంధనలు చేయవలసిన అవసరం ఉన్నది నిన్న కొందరు సభ్యులు నదీ తటంలో ఉన్న భూమినికూడ assign చేయాలని వాదించారు నదులు మనకు ఎంతలాభం చేస్తున్నాయో, అవి అప్పుడప్పుడు ప్రకోపించి అంతటినష్టాన్నికూడ కలుగజేస్తున్నాయనే విషయం మనకు తెలియనిదికాదు బీహారులో కోసీ, దామోదర్ నదుల ఉత్పాతంవల్ల కలుగుచున్న అపారనష్టం మనకందరకు తెలుసు కాబట్టి నదీతటాలలోని భూమిని indiscriminate గా, అశాస్త్రీయంగా, అవకతవకగా ఎంతోకాలంగా దురుపయోగం చేసినందువల్ల ఈనాడు యీ దుష్పరిణామాలు వచ్చాయని శాస్త్రజ్ఞులు ఘంటాపథంగా చెబుతున్నారు అందువల్ల బీదవారని, కష్టపడుతున్నారని considerations చూపించుటవల్ల అందరినీ బీదలుగా తయారుచేసే పద్ధతి అవలంబిస్తున్నామేగాని, మనకుఉన్న సంపదను సరిగా ఉపయోగించుకునే మార్గము ఆలోచించుటలేదు. మనకు ఎంత కష్టమువచ్చినా, ఎంత విమర్శను ఎదుర్కొనవలసివచ్చినా శాస్త్రీయంగా మన

సంపదను ఉపయోగించుకునే పద్ధతి ప్రభుత్వము అవలంబించవలెనని మనవి చేయుచున్నాను

ఈరూల్సు సందర్భములో చాలమంది చాలవిషయాలు చెప్పారు పోరంబోకులు వివిధరకాలుగా ఉంటాయి అన్ని పోరంబోకులు assign చేయవలసిన అవసరంలేదు శాసించడంకన్న, వాటిలో ఏఏరకాలు assign చేయనవసరం లేదో, ఏ రకాలు assign చేయుటవలన ప్రమాదం లేదో వాటిని వేరు వేరుగా ఉల్లేఖిస్తే బాగుంటుందని అభిప్రాయపడుతున్నాను 10 సంవత్సరములనుంచి కబ్జాలో భూమివుంటే దానిని ఈనాడు బేదఖలుచేయాలంటే ఉత్పాతం రావచ్చు అశాంతికి దారి తీయవచ్చు ఇకముందు assign చేయబడే భూములకు ఈరూల్సు వర్తించునట్లు, యింతకుముందు assign చేయబడిన భూములకు, లేక assign చేయుటకు pending గా ఉన్న భూములకు వర్తించునట్లు చేస్తే బాగుంటుంది దానివల్ల కొంతైనా ప్రతిపక్ష సభ్యులు, యితరసభ్యులు చెప్పిన ప్రమాదము తగ్గుతుందేమోనని, వారి ఆక్షేపణను ఎదుర్కొనుటకు వీలుంటుందేమోనని అభిప్రాయ పడుతున్నాను ముఖ్యంగా గయిరాన్ భూములగురించి చాలమంది సభ్యులు విచిత్రవాదాలు లేవదీసినారు తెలంగాణాలో గయిరాన్ భూమి భూస్వాముల చేతులలో ఉన్నది కనుక దానిని పూర్తిగా abolish చేస్తే బాగుంటుందని చెప్పారు అది సరైనదికాదు గయిరాన్ భూమి 10% ఉంచండి కాని అది ఏ ఉద్దేశమునకై ఉంచబడినదో దానికి ఉపయోగపడేట్లు ఖచ్చితంగా అమలుజరిపే ప్రయత్నం చేయండి ఈనాడు అది సరైన పద్ధతిలో ఉపయోగించబడుటలేదని, అందువల్ల అసలు తీసివేయవలెనని చెప్పుట Counsel of despair అవుతుంది ఈనాడు గయిరాన్‌భూమి ఉంచవలసిన అవసరం గుర్తించినందుకు రెవిన్యూ మంత్రి గారిని అభినందిస్తూ, ఈ రూల్సును సరైన పద్ధతిలో అమలుజరిగేట్లు చూడవలెనని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ వి రామారావు (షహబాద్-రిజర్వుడు) అధ్యక్షా, నేడు ప్రవేశపెట్టిన లాండ్ ఎసైన్‌మెంటు రూల్సుకు సంబంధించి నేను కూడ కొన్ని సూచనలు యిచ్చెదను తెలంగాణాలో ఖారిజ్ కాతా భూములు, పోరంబోకులు, బంచరాయిలు మొదలైనవి భూమి లేనటువంటి బీదజాతికి, హరిజన జాతికి యివ్వవలెననే సమస్యపై వచ్చినవి హరిజన ఉద్యమము తెలంగాణాలో వచ్చినప్పుడు వారికి యీ భూములు యివ్వవలెనని ఆందోళన చేయుటవలన యీ భూములు యివ్వడమైనది

Backwards class వారుకూడ భూములులేనివారే కాబట్టి వారికికూడ హరిజనులకు ఇచ్చినట్లుగానే భూములు ఇవ్వాలని కోరగా ఇవ్వడం జరిగింది

"పోరంబోకులు, బంచరాయి భూములు మున్నగు లక్షలకొలదీ ఎకరాలభూమిని ప్రభుత్వం పేదవారికీ, హరిజనులకు పంచిపెడుతున్నది" అని హరిజననాయకులు, ఇతర సంఘాలవారుకూడ ఘనమైన ప్రచారంచేసినారు అని నేను ఇక్కడ గర్వంతో చెబుతున్నాను ప్రభుత్వం భూములు ఇస్తామని ప్రచారం చేయడం వల్లనే ప్రజలుకూడ సంతోషంగా చెప్పుకున్నారు కాని ప్రభుత్వం అటువంటి భూములను prohibit చేయడంతోటే ఆప్రచారంకూడ prohibit చేయబడినది భూములకు ఇవ్వకపోవడంవల్ల అన్నిజాతులకంటె హరిజనులకు ఎక్కువ నష్టం కలిగింది సాధారణంగా హరిజనవాడలు గ్రామాలలో ఒక border న వేరుగా ఉంటాయి ఇంతకాలంనుంచీ హరిజనులకు భూములు ఇస్తూ, ఇప్పుడు నిషేధించడమనేది చాల అన్యాయమైన విషయం హరిజనులు తమ జీవనోపాధి కోసం కేవలం భూములపైననే ఆధారపడి ఉంటున్నారు, కాని పరిశ్రమలపై ఆధారపడి వుండుటలేదు తెలంగాణాలోని అన్నిజిల్లాలకంటె బాగా వెనుకబడినది హైదరాబాదు జిల్లాయే ఈజిల్లాలో వెనుకబడిన ప్రజలందరికంటె బాగా వెనుకబడినవారు హరిజనులు, ఇతర జిల్లాలో హరిజనులకు, వెనుకబడిన జాతులవారికి భూమినిస్తున్నట్లుగానే యీ జిల్లాలోకూడ ఇవ్వడానికి ఇక్కడ భూములులేవు ఇదివరకు యీజిల్లాలో హైదరాబాదు మిలిటరీఉండడంవల్ల, బ్రిటిష్‌వారి మిలిటరీ ఉండడంవల్ల వారికి గుఱ్ఱాలుఎక్కువగా ఉండడంవల్ల ఆ గుఱ్ఱములకు కావలసిన గ్రాసంకోసం అనేక లక్షల ఎకరములభూమిని అట్టే పెట్టుకొన్నారు అందువల్ల పేదవారికి భూములివ్వడానికి ఎక్కడకూడ భూములు లేవు కాని, ఇప్పుడు హైదరాబాదు మిలిటరీలేదు, బ్రిటిష్‌వారి మిలిటరీలేదు, గుఱ్ఱములు లేవు కాబట్టి ఇదివరకు grazing field క్రిందవున్న భూములను ఖారీజ్‌ఖాతా భూములుగా మార్పించి యీ జిల్లాలోవున్న హరిజన, గిరిజన, వెనుకబడిన జాతులవారికి ఇవ్వాలని నేను మంత్రిగారికి మనవిచేస్తున్నాను

ఒక్కొక్క గ్రామానికి 10% భూమిని అట్టే పెట్టాలనేది చాలా కష్టము లను తెచ్చిపెట్టేసమస్య, ప్రతిగ్రామంలోనూ యీతీరుగా భూమి ఉండదు ఈవిషయంలో నానియోజక వర్గానికి సంబంధించి ఒక ఉదాహరణ చెబుతాను అక్కడ బాలానగర్ అనేగ్రామంలో 700 ఎకరాలభూమి వున్నది 700 ఎకరాలలో దాదాపు 40, 50 ఎకరాలభూమి ఖారీజ్‌ఖాతాక్రింద వున్నది తక్కిన 650 ఎకరాలభూమి పట్టాభూమిగా భూస్వాముల ఆధీనంలో వున్నది గ్రామానికి 10% భూమి ఉండాలనే సూత్రంప్రకారం చూచినట్లయితే ఆగ్రామంలో 70 ఎకరాలభూమి గైరాను, పోరంబోకు,ఖారీజ్‌ఖాతా భూములుగా ఉండాలి కాని, 70 ఎకరాలు లేనందువల్ల "ఆభూమి హరిజనులకు ఇవ్వడానికి వీలులేదు" అని కొంతమంది దరఖాస్తుపెట్టుకోగా కలక్టరుగారు

చెప్పారు అయితే మిగిలినభూములన్నీ సాగులోలేవు సాగులో 30 40, లేక 50 ఎకరాలభూమి మాత్రమే వున్నది మిగిలిన భూములలో పట్టావారు లైన భూస్వాములందరూ గడ్డిపెంచి పట్టణాలకుతెచ్చి అమ్ముకోడం, పశువులను మేపుకోవడం జరుగుతున్నది ఇటువంటి పరిస్థితిలో 10% అనేది ఎట్లా కుదురుతుంది? అందువల్ల ఎటువంటిచోట్ల 10% ఉండాలి, ఎక్కడ 5% ఉండాలి అనేది ప్రభుత్వం జాగ్రత్తగా ఆలోచించి ఒకనిర్ణయానికివస్తే బాగుంటుందని నేను భావిస్తున్నాను కొన్ని ప్రాంతాలలోని హరిజనులకు రెండు, మూడు సంవత్సరాల క్రింద కొన్నిభూములు ఇచ్చారు ఆభూములలో తాటి, ఈత మున్నగుచెట్లు వున్నాయి కాని యీమధ్యవచ్చిన circulars ప్రకారం ఆభూములు ఎవరికి ఇవ్వడానికి వీలులేదని చెబుతున్నారు అక్కడనే అగ్రికల్చర్ డిపార్టుమెంటువారు seed farms ను start చేస్తున్నారు హరిజనులు 3, 4 సంవత్సరాలనుంచీ ఎంతో శ్రమపడి, డబ్బు ఖర్చుచేసి వ్యవసాయ భూమిగా మార్చుకొన్న భూమిలో ఇప్పుడు seed farms పెడుతున్నారు. వికారాబాద్‌లో యీ విధంగా జరిగింది మొన్న నేను తాండూరు పోయినప్పుడు అక్కడి హరిజనులు కూడ వచ్చి యిదేవిధంగా జరిగిందని చెప్పారు మహబూబ్‌నగర్‌లో కూడ ఇట్లాగే seed farm పెట్టినారట 4, 5 సంవత్సరాలనుంచి హరిజనులు సాగుచేసుకొంటున్న భూమిలో seed farms పెట్టడం ఏమి న్యాయం ఈ విషయమై మేము ప్రభుత్వానికి మెమొరాండాలు కూడ ఇవ్వడం జరిగింది

*(Sri P. V Narasimha Rao in the Chair)*

కొన్నికొన్ని గ్రామాలలో గైరాను, పోరంబోకు భూములు లేక పోయినా అడవి భూములు ఉంటాయి నామకః జంగిల్ అని ఉంటుంది కాని అక్కడ అడవి ఏమీ ఉండదు టేకు మున్నగు కలపనిచ్చే వృక్షాలు కూడ ఉండవు ఇదివరకు Britishers వ్యవసాయం క్రింద ఉన్న భూముల దగ్గరకు పోయి camp వేసేవారట బ్రిటిష్‌వారు వెళ్ళిపోయినా ఆ భూములు మాత్రం అడవి భూములుగానే ఉండిపోయాయి ఈ విషయమై తగువిధంగా ప్రభుత్వం వారు ఆలోచించవలసి యున్నది అవి నిజంగా 40,50 సంవత్సరాల క్రిందట వ్యవసాయ భూములుగనే ఉండేవి కాని, అడవులు మాత్రం కాదు ఆ భూములను గ్రామాలలోని పేదవారికి ఇచ్చినట్లయితే Grow More Food అనే స్కీము కూడ ఫలప్రదం అవుతుంది భూములు బాగుపడతాయి ఈ విషయమై కూడ ప్రభుత్వానికి మెమొరాండములు ఇచ్చినాము

ఎన్నో మైళ్ళ దూరంనుండి హరిజనులు దరఖాస్తులు తీసుకువచ్చి మంత్రి గారికి ఇస్తే, కొన్ని మాసాలైనా వారివద్దనుండి జవాబు రావటంలేదు లాండ్

ఎసైన్‌మెంటు రూల్సులో "తహశీల్‌దారు అప్లికేషన్సు తీసుకొన్న తరువాత, ఇన్ని రోజులలోపల తన అభిప్రాయం చెప్పాలని" చెప్పినవిధంగా, మంత్రులు కూడ, తాము తీసుకొన్న దరఖాస్తులకు ఇన్ని రోజులలోపల జవాబు ఇవ్వాలని ఒక నిబంధన పెడితే బాగుంటుంది మంత్రిగారు తమవద్దకు వచ్చిన దరఖాస్తులపై మాసాలకొద్ది, సంవత్సరాలకొద్ది శ్రద్ధతీసుకోకపోవటం చాల విచారకరమైన విషయం

శ్రీ కె వెంకట్రావు నాతో చెప్పి, చర్చించని విషయం ఏదో, రామారావుగారు చెబుతారా ?

శ్రీ వి రామారావు మా కూకటిపల్లి గ్రామంలో కొంత జంగ్లాత్ ఉన్నది "అక్కడ జంగ్లాత్ లేదు, మాకు అక్కడ భూమి కావాలి" అని ఆంధ్ర ప్రదేశ్ బంజారా సమితివారు ఒక దరఖాస్తు పెట్టారు ఆంధ్ర ప్రదేశ్ బంజారా సమితి ఈ పృథ్వీమీద ఎక్కడ ఉన్నదో తెలియదు ఆ ఆంధ్ర ప్రదేశ్ బంజారా సమితి పేరిట ఏడువందల ఎకరాలు, అడవినుండి తీసి ఇవ్వాలని ఎగ్రికల్చర్ డిపార్టు ఒక తీర్మానానికి వచ్చింది అక్కడి హరిజనులు, వెనుకబడినజాతులవారు యీ విషయం తెలుసుకొని మంత్రిగారికి ఒక దరఖాస్తు సమర్పించటం అయినది "మా ఊళ్ళో బంజారాస్ లేరు, ఈసంఘం ఎక్కడిది? యీ సమితి ఎక్కడిది? దీనికి 700 ఎకరాల భూమి ఇవ్వటం ఏమిటి? ముందర యీ గ్రామంలో భూమిలేనివారికి భూములు ఇచ్చిన తరువాత, ఏ సంఘానికి ఇచ్చినాసరే" అని ఆ దరఖాస్తులో తెల్పటం జరిగింది మన రెవిన్యూమంత్రిగారికి, చీఫ్ మినిస్టరుగారికి, ఆ నియోజకవర్గానికి సంబంధించిన కె వి రంగారెడ్డిగారికి దరఖాస్తులు ఇవ్వటం జరిగింది ఇంతవరకు ఆ దరఖాస్తులపైన చర్య తీసుకోలేదు

శ్రీ కె వెంకట్రావు అక్కడ ఇద్దరికి తగూ ఉన్నది ఆ తగూ తీరేదాకా వాళ్ళకు ఎసైన్ చేయటం ఎలా సాధ్యం అవుతుంది ? రామారావుగారు ఒక పిటీషన్ తీసుకువచ్చి ఇచ్చారుగనుక, విచారణ లేకుండా ఎసైన్ చేయవలసిందేనా ? ఆ బంజారులను గురించి అంత లైటుగా వారు యీ సభలో మాట్లాడటము న్యాయమా ? ఇక్కడ ఒక సంఘం ఉన్నది అచ్చు కాగితాలు ఉన్నవి హరిజన సేవక సంఘమని అచ్చు కాగితం ఎలా వస్తోందో, బంజారా సేవక సంఘమని అచ్చు కాగితం వస్తుంది

మిస్టర్ ఛైర్మన్ (శ్రీ పి వి నరసింహారావు) మీరు రూల్సుకు సంబంధించి మాట్లాడండి ఇండివిడ్యువల్ కేసెస్ ఉంటే, వాటిని గురించి తరువాత మంత్రిగారికి తెలియజేస్తే విచారిస్తామని మంత్రిగారు చెప్పారు

శ్రీ వి రామారావు  బంజారాలకు హరిజనులకు ఉన్న తగాదా తీర్చటం మా అభిప్రాయం అని మంత్రిగారు అంటున్నారు  అసలు ఆ ఊళ్ళో బంజారాలు ఉన్నారా అన్నది ప్రభుత్వం ఆలోచించాలి  వాళ్ళకు 700 ఎకరాల భూమి ఇవ్వటం సామాన్యమైన విషయంకాదు

శ్రీ కె వెంకట్రావు  ఒక సంగతి గౌరవసభ్యులు తెలుసుకోవాలి ఏ ఊళ్ళో భూమి ఆ ఊళ్ళో వారికి ఇవ్వటం కొంచెం న్యాయమేగాని, మొత్తం అంతా వారికే ఇవ్వాలని ఎక్కడా లేదు  అక్కడ 70 మంది హరిజనులు ఉండి, 700 ఎకరాలు ఆ 70 మందికే ఇవ్వమని, ఇతర వెనకబడిన తరగతులవారికి ఇవ్వకూడదని చెప్పటం ఏమి న్యాయమో  అర్థంకాదు

శ్రీ వి రామారావు  కేవలం హరిజనులకే అదంతా ఇమ్మనమని నేను అనలేదు  భూములులేని హరిజనులకు, వెనుకబడినజాతులవారికి ఇవ్వమన్నాము ఎవో, ఎక్కడో, బంజారా సంఘం ఉన్నదనీ, దానిపేర 700 ఎకరాలు శాంక్షన్ చేయటము ఎట్లా న్యాయమో  నాకు తెలియటంలేదు  నేను నా నియోజకవర్గమున కని, విని, ఎరిగినసంగతులు చెప్పినపుడు, మంత్రిగారు వాటిమీద ఎక్కువ శ్రద్ధవహించి పనిచేస్తే బాగుంటుందని నాయొక్క భావన

శ్రీ కె వెంకటరావు  నేను యీ సభవారి ముందర చెబుతున్నాను రామారావుగారు అటువంటి పద్ధతిన నడిస్తే ఏపనీ జరగదు  నియోజకవర్గనుండి వచ్చిన సభ్యులు, తమ నియోజకవర్గంలోని సంగతులు మంత్రులకు చెప్పటము న్యాయమైన విషయమేగాని, ప్రతిరోజూ ఎవరినో ఒకరిని తీసుకొని "ఆ భూమి వీరికియ్యి, యీ భూమి వారికియ్యి" అని చెప్పి, బాధపెడుతూంటే, ఏ ప్రభుత్వమూ నడవదు  రామారావుగారు ఇక్కడ మంత్రిగా కూర్చొన్నా, ఆపని వారు చేయలేరు

శ్రీ వి రామారావు  దేశాన్ని, ప్రజలను రక్షించాలనే ఉద్దేశంతో శాసనసభ్యులుగా మనం ఇక్కడకు వచ్చాము  మనము ఎన్నికలలో పల్లెటూళ్ళకు పోయి ప్రజలకు అభయము ఇచ్చాము  ప్రజలందరూ మనకు ఓట్లు ఇచ్చి గెలిపించారు  ప్రజలు మనదగ్గరకు వచ్చినపుడు, వాళ్ళ పనులు మనం చేయాలి, అనే అభిప్రాయంప్రకారం మంత్రులకు చెప్పటం జరిగింది  అంతేగాని, మా పనిపాటలు పోగొట్టుకొని, దరఖాస్తులు పుచ్చుకొని మంత్రిగారిని కష్టపెట్టం మాయొక్క అభిప్రాయంకాదు  పల్లెటూళ్ళలో హరిజనులు ఉన్నారు  వాళ్ళలో సాధారణంగా తోళ్ళపనులు చేసుకొనేవారు ఉన్నారు  ఈనాడు మన ప్రభుత్వం తోళ్ళ అభివృద్ధికొరకు కొన్ని లక్షల, కోట్లరూపాయలు ఖర్చుపెడుతోంది  కాబట్టి ప్రభుత్వం నిర్ణయించిన 10% భూమిలో తోళ్ళ కార్ఖానా కట్టు

కొనుటకు వారికి ఒకఎకరం ఇస్తే బాగుంటుంది ఆవిధంగాఇస్తే, వాళ్ళు బాగు పడటానికి అవకాశం ఉంటుంది అని చెబుతూ, ఇంతటితో నేను ముగిస్తున్నాను

శ్రీ కృష్ణమాచారి (సంగారెడ్డి-జనరల్) అధ్యక్షా ! ప్రభుత్వముయొక్క యీ లాండ్ ఎసైన్‌మెంటు పాలసీపైన, మధ్యమధ్యన GO లు వస్తూ వచ్చాయి ఇప్పుడు మళ్ళీ ఒకటి మనముందు వచ్చింది కాని "యీ GO కూడా సమగ్రంగా ఉంది తృప్తికరంగా ఉంది" అని చెప్పటానికి ఏమాత్రం వీలులేదు దీనిలో ముఖ్యంగా కొన్ని విషయాలు ఉన్నాయి వాటిని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను మొదటి రూలులో పోరంబోకులు దీంట్లో చేర్చబడినవి రెండురకాలుగా ఉంటాయి (1) కేవలం రాళ్ళు, రప్పలుతో ఉన్న భూములు పోరంబోకులుగా తెలంగాణాలో భావించబడినవి కాని దీనిలో ఒకచిక్కుకూడా ఉన్నది భూస్వాములు తమస్వంత పట్టాభూమిలో బావులు త్రవ్వించుకొన్నారు కొన్ని గుడిసెలకొరకు, పశువులు కట్టేసేందు కొరకు, బావులకొరకు తమస్వంత పట్టాభూమిలో కొంతభూమి కేటాయించు కొంటారు తెలంగాణాలో అటువంటి భూములను పోరంబోకులుగా, విలేజ్ రికార్డులలో నమోదు చేశారు తరతరాలనుండి ఆభూములు వాళ్ళస్వాధీనంలో ఉన్నప్పటికీ, అవి వాళ్ళ స్వంతభూమి అయినప్పటికీ, అక్కడబావులు మొదలైనవి ఉంటటంబట్టి, అభూములు రికార్డులలో "పోరంబోకులు" అని వ్రాయబడినవి భూస్వాములు బావులు మొదలైనవి త్రవ్వుకొన్న భూములనుండి ఇప్పుడు వాళ్ళను బేదఖలు చేయటం, ఏవిధంగానూ న్యాయంగా ఉండదు.

అంతేగాక ఖారిజ్‌ఖాతా భూములకన్న యీనాడు గ్రామాలలో పోరంబోకులు చాల వున్నాయి అవన్నీ సేద్యానికి అర్హంగా వున్నాయి అందువలన వాటిని మినహాయించడం అన్యాయమే అవుతుందని మనవి జేస్తున్నాను

తరువాత రైతులకు యివ్వవలయు ననుకున్న స్థలాలు గాక అక్కడక్కడ మధ్యలో కొంత భూమి మిగిలిపోతున్నది దానిని కూడా రైతులకు యివ్వవలెను లేనిచో అటు అరణ్యం పెంచడానికీ పనికిరాక, ఇటు సేద్యానికీ పనికిరాక వృధాఅవుతుంది అందువలన దీనిని పరిశీలించాలని మనవిజేస్తున్నాను

గాయిరాను భూముల విషయంలో చాలామందికి అభిప్రాయభేదాలున్నాయి. ఇందులో 10% వుండాలా, అక్కర్లేదా, అనే విషయం నిన్నటి నుండి చర్చలలోకి వస్తున్నది. పశువుల గ్రాసం కొరకు, అవి తిరిగేందుకు కొంత స్థలం అవసరమే దానిని ఎవరూ కాదనలేరు. అయితే 10% వరకు విడిచిపెట్టాలనడం అన్యాయం ప్రస్తుత పరిస్థితులను బట్టి యిది సమగ్రమైన విధానంకాదని

మనవిజేస్తున్నాను ఈ విషయంలో నేను ప్రభుత్వానికి రెండు, మూడు సూచనలు చేయదలచుకున్నాను

10% కు లోపల కూడా రైతులు ఆ భూములను తమ స్వాధీనంలో వుంచుకున్నారు అయితే ఆయా భూముల్లో వున్న చెట్లను, రాళ్ళు, రప్పలను తీసివేసి కొన్ని సంవత్సరాల్లు శ్రమపడి వారు ఆ భూములను సేద్యానికి అర్హంగా తయారుజేశారు తీరా వారు ప్రతిఫలం అనుభవించే సమయానికి అధికారాన్ని ఉపయోగించి ప్రభుత్వం వాటిని లాక్కొన ప్రయత్నించడం నిజంగా అధికార దుర్వినియోగ మవుతుందేమోనని చెబుతున్నాను

ప్రతి గ్రామంలోను ఈ గాయిరాను భూములు కొన్ని స్థలాలలో 2, 3 ఎకరాలు చొప్పున ఉంటున్నవి కేవలం ఒకచోట రెండెకరాలు మరొకచోట నాలుగెకరాలు యీ విధంగా విడిచిపెట్టినంతమాత్రాన పశువులకు కూడా లాభమేమీ వుండదు బీద రైతులకు దానివలన నష్టం కలుగుతుంది అందువలన ఆ విధంగా కాకుండా మొత్తం గ్రామానికి సంబంధించి ఎక్కడయితే అవసరం అనిపిస్తుందో అక్కడ ఒక పెద్ద ప్లాటును పశువులకొరకు నిర్దేశిస్తే సరిపోతుంది కాని యింత percentage ప్రకారం పశువులకు కేటాయించాలనడం వలన లాభంలేదు దీనివలన ప్రభుత్వం యొక్క వుద్దేశం కూడా నెరవేరదు

తరువాత 5 వ క్లాజు గురించి నేను కొంత మనవిచేయదలచుకున్నాను Minimum extent విషయంలో ఒక ఎకరంనుండి అయిదెకరాల వరకు అనడం ముందువాటికి అయితే బాగుంటుందని మనవిజేస్తున్నాను ఇదివరకు చాలకాలం నుండి— బహుశా నేను యిప్పుడు ఆ విషయం ప్రస్తావించవచ్చుననుకుంటాను— రజాకారు గొడవల సమయములో ఒక సంకుచితభావముతో హైదరాబాదు ప్రభుత్వం land assignment ను ప్రారంభించినది కాని దాని పరిణామం బాగుగనే జరిగినది అయితే ఈనాడు మనం విశాలభావంతో యీపనిని చేస్తున్నాం ఇంతకుముందు అక్కడక్కడ భూములను ఆక్రమించుకున్నవారు ఆయా భూములను తమ కష్టాన్ని ధారవోసి సేద్యానికి వుపయోగించే విధంగా చేసుకున్నారు ఇప్పుడు వారి స్వాధీనంనుండి వాటిని తీసుకొనడం వారి జీవితాలను భగ్నంచేయడం అవుతుందని మనవి జేస్తున్నాను

ఇంక చెట్లవిషయంలో వారికి యిష్టమైతే యివ్వవచ్చు లేకపోతే ప్రభుత్వానికి ఆ చెట్లపైసలు అబ్కారీ మొదలైనవాటిద్వారా వస్తాయని ఒక క్లాజులో చెప్పబడివుంది అయితే ఈవిధంగా క్లాజువుంటే - మొత్తం - ఒక్క చెట్టుకూడా లేకుండా ఫైసలాచేస్తారేమోననే భయంకూడావుంది కనుక అవి కూడా రైతులకే యిచ్చివేస్తే సరిపోతుందని మనవిజేస్తున్నాను.

ఇక కో-ఆపరేటివ్స్ విషయంలో ఒక్కొక్క కో-ఆపరేటివ్‌లో 30, 40 ఎకరాలుంటేతప్ప అవి అభివృద్ధికావు ఆవిధంగా లేకపోతే వాటిని అభివృద్ధి చేయడానికి మనం ప్రయత్నించినట్లుకూడా వుండదు

ఎవిక్షను విషయంలో, 14 వ క్లాజులోని (A)భాగము బాగుంది అది వుండడం అవసరము ఎన్నోసంవత్సరాలనుండి ఆక్రమించి వున్నప్పటికి, ఎక్కువ ఎకరాల భూమిగలవారు యీ విధంగాచేస్తే, వారినుండి భూమిని తీసుకోవాలి తీసుకొనవలెనుకూడ అంతేగాని కష్టపడి పండించుకొంటున్న బీదప్రజానీకమునుండి తీసుకొనడం అన్యాయమే అవుతుంది

15 వ నిబంధన చాలా నిరర్థకమైనదని మనవిజేస్తున్నాను ఇది కలహాలకు, చాలానష్టాలకు దారితీస్తుందని మనవిజేస్తున్నాను. దీనిని తీసివేయడం మంచిది మనం కలహాలను పెంచేవిధంగా అధికారాన్ని ఉపయోగించడం మంచిదికాదు ఈ అవకాశం కలుగజేసినందులకు అధ్యక్షులవారికి కృతజ్ఞత తెలుపుతూ యింతటితో విరమిస్తున్నాను

శ్రీ పి. సుందరయ్య అధ్యక్షా, **Land Assignment Rules** కు సంబంధించి గత రెండురోజులుగా చర్చ జరుగుతున్నది అనేకమందిసభ్యులు అనేక సూచనలు చేశారు వాటన్నింటికీ మంత్రిగారు వివరన సమాధానం చెబుతారు మాపార్టీ తరపునకూడ చాలామంది మాట్లాడినారు ఏవిషయాలను అయితే మేము ప్రభుత్వదృష్టికి తీసుకురావలయు ననుకొంటున్నామో, వాటిని మరొకసారి చెబుతాను

మొదటిది నిషేధపులిస్టులో చేర్చిన వాటిజాబితా మనకు యివ్వబడింది ఈ నిషేధపులిస్టులో ఈక్రిందివాటిని చేర్చకూడదని మాఅభిప్రాయం వ్యవసాయానికి పనికిరావని యిదివరకే వదిలివేయబడిన **abandoned tanks** ఆచరణలో మాత్రము వదిలివేయబడినవిగాని, రికార్డులలో యింకను వదిలివేయబడలేదు కనుక ఈనిషేధపులిస్టు తయారుజేసేప్పుడే వీటిని దీంట్లోనుండి మినహాయించాలని సూచనపెడితే బాగుండేది, ఆవిధంగా సూచించలేదు అందువలన వారు రికార్డులుచూసి యీ **abandoned tanks**ను **tank beds** అనేపేరుతో నిషేధపులిస్టులో వ్రాసివుంటారు ఆవిధంగా జరుగకుండా చూడాలి అదేవిధంగా చెరువు లోతట్టు విషయంలో—నీటిమట్టానికంటే పైనవున్నభాగాన్ని వ్యవసాయానికి యిచ్చేదానికే అవకాశముండాలి వీటిని నిషేధపులిస్టులో చేర్చరాదు ముఖ్యంగా తెలంగాణాప్రాంతంలో షికింహక్కులు అనేపేరుతో చాలా కాలంనుండి యివివున్నవి 'వాటినిగనుక యిచ్చినట్లయితే వ్యవసాయానికి పనికిరాకుండా ఆచెరువులు పూడిపోతాయిగదా!' అనవచ్చు తెలంగాణాప్రాంతంలో

గట్లుపెట్టి తరిసాగుకు వుపయోగించడం జరుగుతున్నది గట్లుపెట్టి తరిసాగు చేయడంవలన మట్టి కొట్టుకువచ్చి చెరువులు పూడిపోవడం సహజంగా జరగదు అందువలన లోతట్టుగావున్న భూములను కనీసం తరిసాగుకు వినియోగించేందుకు వీటిని యిందులో చేర్చవలసి వుంటుంది

పోరంబోకులనుగురించి ఒక ముఖ్యమైనవిషయం యిదివరకు మంత్రిగారిదృష్టికి తీసుకరావడం జరిగింది దానికి సంబంధించి వారు ప్రారంభోపన్యాసంలో చెప్పారు ఈలిస్టులో పోరంబోకు అనేపదం వుపయోగించేప్పుడు ఆంధ్రప్రాంతంలో ఈపదానికివున్న definition ప్రకారం యిక్కడ వర్తింపజేసి, (అంటే—పుంతలు, డొంకలు, వాగులు, కాలవగట్లు, గ్రామసరిహద్దులు) వీటిని పోరంబోకులుగా పరిగణించి వాటిని నిషేధపులిస్టులోనుండి తీసివెయ్యాలి అంతేగాని—రికార్డులో వున్నంతమాత్రాన వాటినిచేర్చడం తెలంగాణా ప్రాంతానికి సంబంధించినంతవరకు వివాదాస్పద మవుతుందని మనవి జేస్తున్నాను దీనిని పరిశీలించవలసిందిగా కోరుతున్నాను

అంతేకాకుండా ఈ పుంతల, డొంకల, వంకల, కాలవగట్ల చుట్టుప్రక్కల కూడా చాలా వెడల్పుగా పోరంబోకులు ఉండటం జరుగుతోంది అవసరం లేకపోయినా చాలా ఎక్కువగా ఉండటం జరుగుతోంది ప్రజలందరకు ఉపయోగంలోలేని ఈ వంక, డొంక పోరంబోకులన్నిటినీ ఈ నిషేధపు లిస్టులో చేర్చకుండా, assignment లో చేర్చమని కోరుతున్నాను వీటిని మొత్తం prohibited list లో నుంచి మినహాయిస్తే, పంచడానికి వీలుకలుగుతుంది

అన్నింటికన్నా ప్రధానమైన విషయం "గైరాన్" భూములకు సంబంధించినది వీటిలో 10% ప్రతి గ్రామంలోను మేకలు, గొర్రెలు, పశువుల మేత కోసం మినహాయించాలని, కొంతమంది శాసనసభ్యులు చెబుతున్నారు ఇది చాలా దురదృష్టకరమైన విషయం ఆంధ్రలో ఈ పద్ధతి లేకపోయినా తెలంగాణాలో దీనిని శాశ్వతంగా ఉంచాలని చూస్తున్నారు మేము పూర్తిగా దీనికి వ్యతిరేకం వెనుకబడిన కులాలనుంచి, వెనుకబడిన ప్రజానీకంనుంచి వచ్చిన శాసనసభ్యులందరూ కూడా ఏకగ్రీవంగా ఈ పద్ధతిని వ్యతిరేకిస్తున్నారు కాబట్టి ఈ విషయాన్ని మంత్రిగారి దృష్టికి మరొక పర్యాయం తీసుకొని రాదలచాము. పార్టీభేదం లేకుండా అందరూ తెలియజేసిన విషయం ఇది బీద ప్రజానీకం తిండిలేక బాధపడుతూ, తాము స్వంతంగా సేద్యంచేసుకోవడానికి ఏ కొద్ది భూమో ఇవ్వమని అడుగుతున్నారు వారికి భూమి ఇవ్వడానికి లేనప్పుడు మరో ఉద్యోగమైనా చూపించాలి. అదీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదు మనుష్యులకే భూమి లేనప్పుడు మేకలకు, గొర్రెలకు కేటాయిస్తామనడం ఎంతమాత్రం న్యాయంకాదు పశుసంపదను అభివృద్ధి చేసుకోవడానికి గైరాన్

భూములు కావాలంటే, ప్రభుత్వంయొక్క reserve forests లో వాటి మేత వారికికోసం ఏర్పాటు చేయాలని మేము సూచిస్తున్నాము ఏ గ్రామంలోనైనా బీదప్రజానీకం తాము స్వంతంగా సాగుచేసుకొంటామని అడుగుతున్నప్పుడు ఒక ఎకరా మాగాణీ, లేక అయిదు ఎకరాల మెట్ట ఇవ్వడం న్యాయం అలా వారికి ఇవ్వడానికి భూములు లేవని చెబుతూ, పశువుల మేతకు గైరాన్ భూములలో 10% వదలాలనడం ఏమాత్రం సమంజసము కాదు ఈనాడు పెద్ద భూస్వాములకే పశువులు ఎక్కువున్నాయి కాని, సామాన్య ప్రజానీకానికి అట్టేలేవు పెద్ద భూస్వాములు పశువులకు కావలిస్తే వారి భూములనుంచి కొంత కేటాయించుకోమనండి బీదప్రజల పశువులు వర్షాకాలంలో నిలవడానికి ఏ కొద్దిపాటిభూమో కేటాయిస్తే చాలు కురుమలు, గొల్లలు వారి గొర్రెలను, మేకలను ఎక్కడమేపుకోవాలని అడుగవచ్చు ఇది ఒక సాకుగా తీసుకొని వచ్చి గ్రామసీమలలోని పేద ప్రజానీకంలో చీలికలు తీసుకొనిరావడానికి, ఒక కులానికి మరొక కులానికీ మధ్య తగాదాలు పెట్టడానికి మాత్రం ఇది ఉపయోగపడుతుంది తప్ప మరొకటేమి కాదు మేకలకు, గొర్రెలకు reserve forests లో కొంత భాగం కేటాయించండి ఆ forests బ్రతక్కపోయినా ఇష్టమే ఆ కురుమలు, గొల్లలకు కూడా భూమిఇవ్వండి వారు స్వంతగా సేద్యంచేసుకొని పంటలు పండించుకొంటారో లేక గొర్రెలను మేపుకొంటారో, ఆ విషయాన్ని వారికి వదిలి వేయండి అంతేకాని వారికి గొర్రెలు ఎక్కువగా ఉన్నాయి కాబట్టి, వాటిని మేపుకోవడానికి ఈ గైరాన్ భూములు కేటాయిస్తామనడం సరైనదికాదు తెలంగాణాలో ఏ గ్రామంలోనైనా గైరాన్ భూమి నూటికి 5 లేక 10 వంతులు లేదని చెప్పి ఇదివరకటినుంచి సాగుచేస్తున్న పేద ప్రజలను తొలగించరాదని మంత్రిగారి దృష్టికి తీసుకొనివస్తున్నాను బీదప్రజల పశువులు, మేకలు, గొర్రెలు తిరగడానికి అదనంగా కావలిస్తే గైరాన్ కేటాయించాలి ఇలా కాకుండా గైరాన్‌లను మినహాయించి land assignment చేయడం జరిగితే చాలా నష్టం జరుగుతుంది

ప్రభుత్వపు లెక్కలప్రకారం తెలంగాణాలో 30 లక్షల ఎకరాలకుపైగా పోరంబోకులు ఉన్నట్లు మంత్రిగారు చెబుతున్నారు ప్రభుత్వం ప్రకటించే "క్రాప్ అండ్ సీరియల్" లోని లెక్కలకు, మంత్రిగారు చెప్పినదానికి ఏమాత్రం సంబంధం లేనేలేదు ఈ రెండింటిలో ఏదో ఒకటి సరియై ఉండాలి, రెండవది తప్పుఅయి ఉండాలి. అందుచేత ఎంత భూమి ఉన్నదనే విషయంలోకి ఇప్పుడు నేను పోదలచుకోలేదు ఏవిధంగా చూచినా భూమిచాలా తక్కువగాఉంది అందులో సాగుకు పనికివచ్చి, త్వరగా సేద్యంలోనికి వచ్చేది ఉంటుందా? అనేది అనుమానాస్పదమైన విషయం చాలా పెట్టుబడి కూడా పెట్టవలసి

ఉంటుంది క్రొత్తగా ప్రాజెక్టులు కట్టబోతున్న వాటిక్రిందనున్న భూములకు ఈ land assignment rules వర్తింపచేయమని చెబుతున్నారు ఈ పరిస్థితిలో ప్రభుత్వం చెప్పిన లెక్కలప్రకారం ఆంధ్రలో 12 లక్షలు, తెలంగాణాలో 30 లక్షల ఎకరాలలో చాలాభాగం project areas క్రింద పండించ డానికి వీలులేకుండా పోతుంది కేంద్రప్రభుత్వం ఈ భూములను అమ్మితేనేకాని అప్పులు ఇవ్వనని పేచీపెడుతోంది కాబట్టి బీద ప్రజానీకం కొనుక్కొనుటకు వీలుగా చాలా సరసమైన ధరలను ప్రభుత్వం నిర్ణయించాలి మినహాయింపు lists లో చేర్చకూడని భూములను గురించి యివి మాయొక్క అభిప్రాయాలు - ఎవరెవరికి ఎంతభూమి ఇవ్వాలనే విషయంలో ఒక ఎకరా మాగాణీ, అయిదు ఎకరాలు మామూలు మెట్ట ప్రతి కుటుంబానికీ ఇవ్వాలని ప్రభుత్వం సూచన చేసింది ప్రతి ఒక్కరికి కాస్తో కూస్తో ఇవ్వాలని సూచించడం జరిగింది అంత మాత్రమే మేము అంగీకరిస్తున్నాము కాని మంచి మాగాణీ ఒక్క ఎకరం అన్నప్పుడు 5-8 నెలలు నీరు supply అయ్యేదిగా ఉండాలి తెలంగాణాలో ఈ విధమైనవి లేకపోవచ్చు, డెల్టా ప్రాంతంలో ఉన్నాయి ఈ formula ప్రకా రము అయిదు ఎకరాలమెట్ట అన్నప్పుడు, మంచిమెట్టకూడా ఉంటుంది అక్కడ 5 ఎకరాల మెట్టఅంటే అర్థంలేదు అటువంటిచోట్ల 2½ ఎకరాలు చేయవలసి ఉంటుంది 2nd or 3rd class irrigation sources క్రిందఉన్న భూములు తరి భూములైనా ఎక్కువపంట పండవు అటువంటిచోట్ల తరిఅనే పేరుతో ఒక ఎకరా కాకుండా 1½ లేక 2 ఎకరాలు ఇవ్వవలసి ఉంటుంది దేవరకొండ ప్రాంతంలో బలహీనంగానున్న రాతిభూము లున్నాయి. వాటిలో పంటలు ఎక్కువ పండవు అక్కడ జనసమర్దంకూడా తక్కువగా ఉంటుంది అక్కడ 7 లేక 8 ఎకరాలుకూడా ఇవ్వవలసి వస్తుందేమో చూడాలి

మొత్తం జనాభాను దృష్టిలో పెట్టుకొని, భూములు ఉన్నఅవకాశాన్ని బట్టి, కొంచము అటోయిటో మార్చుకోవలసి ఉంటుంది ఒకఎకరం మంచి మాగాణి, అయిదు ఎకరాలు మెట్ట అన్నప్పుడు, మంచిమెట్ట అయినట్లైతే కొంచము తగ్గించవలసివుంటుంది అలాగే పనికిరానటువంటి తరి అయినట్లైతే ఎక్కువ చేయవలసిన అవసరంకూడఉన్నది. దీనిని దృష్టిలోపెట్టుకొని ప్రభుత్వం ఈ formula ను ఫైనలైజు చేయవలసి ఉంటుంది 1959 సంవత్సరాన్ని అసైన్‌మెంటు సంవత్సరముగా తీసుకొని, ఆసంవత్సరం లోపల, ఈ భూములు అన్నిటిని పంచిపెడతామని రెవిన్యూమంత్రిగారు అన్నారు అందుకు తప్ప కుండా మంత్రిగార్ని అభినందిస్తున్నాను దీనిని ఆచరణలో పెట్టడానికి అన్ని పార్టీల సహకారాన్ని, ప్రభుత్వం అర్థిస్తున్నందుకు ప్రభుత్వాన్ని కూడ ఈ సందర్భంలో అభినందిస్తున్నాను ఈ సందర్భంలో అన్ని పార్టీల సహాయసహ

కారాలు తప్పకుండా లభిస్తాయనికూడ మనవిచేస్తున్నాను అయితే ఈ అసైన్‌మెంటు చేసేటప్పుడు, పట్టాలు యివ్వనటువంటి వాటికికూడ ఈ రూల్సునే వర్తింపజేస్తాము అన్నట్లయితే ఒకవిషయం గుర్తుంచుకోవాలి ఇదివరలో ప్రభుత్వం 2½ ఎకరాలు మాగాణి, 5 ఎకరాలు మెట్టపేరుతో సివాయి జమాదార్లకు యిస్తామని తెలంగాణాలో చెప్పడం జరిగినది తెలంగాణాలో బేసిక్ హోల్డింగు— మంచిమాగాణీ అయినట్లయితే 8 ఎకరాలు, అంతమంచిది కానట్లయితే 5, 6 ఎకరాలుగా ఉన్నది అందుచేత తెలంగాణా రూల్సు ప్రకారం అయినా, ఆంధ్రరూల్సు ప్రకారంఅయినా final పట్టా యివ్వకుండా, టెంపరరీగా బేసిక్ హోల్డింగు అనో, లేక 2½ ఎకరాలు మాగాణి అనోచెప్పి, ఆరీతిగా సాగుచేసుకొనేటటువంటివారిని, ఏమాత్రం తొలగించకుండా ఉంచాలని కోరుతున్నాను ఎందుచేతనంటే వారు చాలాకాలంనుంచి ఆ భూములను సాగుచేసుకోవడం జరుగుతున్నది కాబట్టి, వారికి ఆ భూములపై తప్పకుండా పట్టాలు యివ్వాలని మనవిచేస్తున్నాను ఇక భవిష్యత్తులో, ఈ రూల్సు ప్రకటించిన తరువాత, ఎకరం, అయిదు ఎకరాలు పరిమితి వర్తింపజేయండి అలా చేయనట్లయితే చాలా చిక్కులను ఎదుర్కోవలసి వస్తుంది అసంతృప్తికి దారితీసి అశాంతి, అలజడి ఏర్పడి, అసలు అసైన్‌మెంటు యొక్క ఉద్దేశ్యమే నెరవేరదు ఈ వివరించిన విషయాలన్నీ బీద ప్రజలకు సంబంధించినంతవరకు మాత్రమే వర్తిస్తాయి ఇక భూస్వాములు ఆక్రమించుకొని వారి స్వాధీనంలో ఉంచుకొన్నదానికి చేయవలసినది ఏమిటి ? అనే ప్రశ్న వస్తుంది వెంటనే వారిని ఆభూములనుంచి తొలగించాలి ఇదివరకే తొలగించి ఉండవలసినది అట్లు తొలగించకున్నట్లయితే వెంటనే తొలగించివేయాలి ఆ సందర్భంలో అన్ని పార్టీల సహకారం ప్రభుత్వానికి లభిస్తుంది ఇదివరకే పట్టాలు ఎవరికైనా యిచ్చినట్లయితే (భూస్వాములకు), లాండు సీలింగు చట్టంలో మార్పుచేసి తీసివేయవలసి ఉంటుంది ఏరకంగా భూములను పంచాలి అనే విషయంలో నేను చెప్పాను ఇంకా కొన్ని చిన్నచిన్న విషయాలు ఉన్నాయి ఇక ఈ భూములను పంచినప్పుడు conditions of assignment ను జాగ్రత్తగా చూడవలసియున్నది హెరిడిటరీగా వచ్చినప్పటికి కూడ, ఇతరులకు అన్యాక్రాంతం చేయకూడదు అన్నారు, అది బాగానే ఉన్నది ఆ భూములను అసైన్ చేసిన వ్యక్తిగాని, కుటుంబంలో ఉన్న వ్యక్తిగాని వ్యవసాయం చేయాలని అంటే బాగానే ఉండేది అంతటితో ఆగక కూలీలను పెట్టుకొని తన అజమాయిషీలో గాని, కుటుంబంలో ఉన్న వ్యక్తుల అజమాయిషీలో గాని సాగుచేసుకోవచ్చునని అన్నారు అసైన్‌మెంటు ద్వారా సంపాదించుకొన్న భూమిని కూలీలచేత సాగుచేసుకోవడం అనేది సరికాదు. అసైన్‌మెంటుద్వారా

భూమిని సంపాదించిన వ్యక్తి, ఆ కుటుంబంలోనివారు కష్టించి పనిచేసి, సాగు చేసుకోవాలనేది ప్రధాన ఆశయము అసలు భూమిలేని బీద ప్రజానీకానికి యిచ్చి, వారిచేతే సాగుచేయించాలనేది ఆశయము గాని, ఏదో వృత్తిలోఉండి, ఈ భూమిని కూలీలచేత సాగుచేయించాలనేది మన ఉద్దేశ్యం కాదని స్పష్టం చేస్తున్నాను వితంతువులు, మైనర్లు జబ్బుపడినవారిసందర్భాలలో కొన్నికొన్ని తాత్కాలికమైన అవకాశాలు కల్పించవచ్చును ఈ విషయంలో ప్రభుత్వం బాగా ఆలోచించాలని కోరుతున్నాను తరువాత ఈ భూములలో తాడిచెట్లు మొదలైనవి ఏవైన ఉన్నట్లయితే, ఆ చెట్లపై అధికారం ప్రభుత్వానికే ఉంటుందని అంటున్నారు తోపులు, వనాలు మొదలైనవి ఉన్న చోట్ల ఆ భూమిని ప్రభుత్వమే మినహాయించి పంపకం చేయవచ్చు అంతేగాని 20, 30 చెట్లు ఉన్నవికదా అని ఆ చెట్లపై అధికారం ప్రభుత్వం ఉంచుకోవడం న్యాయం కాదు ఆ చెట్టుమీద వచ్చే ప్రతిఫలాన్ని అనుభవించే హక్కు, ఆ భూమి లభించినవారికే యిచ్చినట్లయితే అతను వ్యవసాయము చేసుకొనడానికి ముందుకువస్తాడు లేకపోయినట్లయితే కృష్ణమాచారిగారు చెప్పినట్లుగా ఆ చెట్లను కొట్టివేయాలనేది కూడ జరుగుతుంది ఎక్కువ చెట్లు ఉన్నట్లయితే కొంత భూమి తగ్గించి యివ్వండి, అంతేగాని ఈ చెట్లను ప్రభుత్వం ఉంచుకోవడం న్యాయంకాదు తరువాత జాయింటు కోఆపరేటివ్ ఫార్మింగ్ సొసైటీస్ అని చెప్పి, అలా joint farming చేసినట్లయితే వాటికి preference యిస్తాము అంటున్నారు joint farming అన్నా, co-operative farming అన్నా ప్రస్తుతం అసంభవము, అది జరిగేపనికాదు, అలా joint farming చేసుకొంటేనే వాటికి సహాయం చేస్తాము అనే విషయంలో మా పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుంది అలా ఏదో experiment చేసి, అందులో విఫలం అయిపోయిందని చెప్పి, చివరికి భూమిలేకుండా చేయడానికి ఇది తోడ్పడుతుంది ప్రస్తుతం ఆ సమిష్టి వ్యవసాయం ఆచరణసాధ్యంకాదు ప్రజలు తమంతటతాము ముందుకు వచ్చినప్పుడు ఆలోచించుకోవచ్చు ప్రస్తుతం యీ ఎసైన్‌మెంటులో ఇది పెట్టడం సరికాదని మనవిచేస్తున్నాను Field tennancy associations లో కూడ, మెంబర్సు తలోకాస్త భూమి తీసుకొని, వ్యవసాయం చేసుకొని ప్రభుత్వానికి పన్ను కట్టడం జరుగుతోంది అంతేగాని సమిష్టిగా వ్యవసాయంచేసి కూలిపుచ్చుకునే విధంగా, అందరూ ఆ ఫలితాన్ని పంచుకోవడం జరగడంలేదు అందుచేత joint farming కావాలని ప్రభుత్వం నిర్బంధంచేయక Field Tenancy Associations లో ఉండేలాగా చేయడానికి ప్రభుత్వం పూనుకోవాలి తరువాత ల్యాండు ఓనర్సుకు చుట్టుప్రక్కల వారి భూమికి ఆనుకొని ఉన్నటువంటి waste lands ను మాగాణి అయితే 40 సెంట్లు,

మెట్ట అయితె రెండెకరాలు, ధరకట్టి యివ్వవచ్చును అని అన్నారు అటువంటి భూమి వారి భూములకు మధ్యగా వుండిగాని, లేక ఆ భూమిని రెండో వారికి ఎవ్వరికీ యివ్వడానికి వీలులేని సందర్భంలో ఉన్నప్పుడుగాని అలా యివ్వడంలో మాకేమీ అభ్యంతరంలేదు అంతేగాని, పుంతలు, డొంకలు, కాలవగట్టులు మొదలైనవంతా అసైన్‌మెంటుచేసి, భూకామందులకు దగ్గరగా ఉన్నదని, 40 సెంట్లు, రెండు ఎకరములు వారికే యిచ్చినట్లయితే పేద ప్రజలకు యివ్వడానికి లేకుండా పోతుందని మనవిచేస్తున్నాను లేకపోయినట్లయితే ఎంతభూమి యిలాగ ప్రభుత్వం యిస్తుందో ఆ దామాషాన ప్రభుత్వం వేరే వారి దగ్గరనుంచి భూమి తీసుకొనుటకు అయినా ప్రయత్నించవలసివుంటుంది

రాజకీయ బాధితులకు ఆంధ్రలో 24 వేల ఎకరాల భూమిని పంచిపెట్టి నట్లుగానే, తెలంగాణాలోకూడ రాజకీయబాధితులకు యివ్వాలనే ఒక క్రొత్త నినాదము వినవస్తోంది రాజకీయబాధితులుకూడ, భూములులేకుండా మనము యిప్పుడు భూములులేని పేదప్రజానీకము అని, ఏనిర్వచనము అయితే చేశామో, ఆనిర్వచనము క్రిందకు వారుకూడ వచ్చినట్లయితే తప్పకుండా వారికికూడ యివ్వవలసినదే! వారు కాయకష్టపడి ఆభూములలో వ్యవసాయం చేయుటకు ఉద్యమించినచో యివ్వవచ్చును ఎందుచేతనంటే దేశంకోసం సర్వస్వము త్యాగంచేసినవారికి తప్పకుండా యిచ్చుటలో అభ్యంతరం ఉండదు కాని ఆంధ్రలో జరిగినట్లుగానే యిక్కడకూడ జరిపించినట్లయితే మేము ఒప్పుకొనేది లేదు అక్కడ జరిగిన దానిని గురించి మంత్రిగారితో మేము ఏకీభవించము మాతో మంత్రిగారు ఏకీభవించరు ఇప్పుడు వాటిని గురించి నేను చర్చించదలచుకోలేదు జరిగిపోయినది జరిగిపోయింది కాబట్టి అదేపద్ధతి యిక్కడకూడపెట్టి, లేనిపోని ఆందోళనకు ఆస్కారం కల్గించవద్దని మనవి చేస్తున్నాను

నిజంగా కాంగ్రెసులో పనిచేసి జైళ్ళకుపోయిన వారికేమైనా ఇవ్వ దలచుకుంటే ఇవ్వండి Pensions ఇవ్వండి అంతేకాని పేదప్రజల స్వాధీనంలో ఉన్న భూములను తీసుకొని, పేదలైనా కాకపోయినా, జైళ్లకు వెళ్ళారనే పేరుతో జాతీయ వీరులనే పేరుతో వారికివ్వడంకాని ఆవిధానాన్ని తెలంగాణాలో ప్రవేశపెట్టడంకాని సరియైనదికాదని చెప్పవలసి ఉన్నది ఇకపోతే land assignment విషయంలో తాసిల్దారులకు కలెక్టర్లకు అధికారాలు ఇచ్చారు ఇది సరియైన పద్ధతికాదు కొంతమంది శాసనసభ్యులు మాట్లాడుతూ land assignment నిమిత్తమై కమిటీలు వేయడం పనికిరాదని అన్నారు కమిటీలను వేయకపోతే land assignment చాలా గొడవలకు దారితీస్తుంది అంతా నిరుపయోగం అయ్యేపరిస్థితులు వస్తాయి ఫిర్కాకు ఒకటికాని రెండు ఫిర్కాలకు కలిపి ఒకటికాని ఒకకమిటీని వేసి assignment కు

పనికివచ్చే భూమినంతను— ఆగ్రామంలోకాని చుట్టుప్రక్కల గ్రామాలలో కాని- ఒకసంవత్సరం లోపులో పేదవారికి పంచవలసినరీతిగా పంచాలని నిర్ణయం చేయాలి ఆకమిటీలో ఆప్రాంతంలో బలంగా ఉన్న రాజకీయ పార్టీల ప్రతినిధులను నియమించాలి ఆకమిటీ చేసిన నిర్ణయాలపై అప్పీలు చేసుకోవాలంటే జిల్లాస్థాయీలో ఒక అఖిలపక్ష కమిటీ అదే రీతిగా ఏర్పాటు చేయవలసి ఉంటుంది దానిపై కావలసిఉంటే ప్రభుత్వానికి అప్పీలు చేసుకోవచ్చును అనుకోండి ఈవిధంగా ఏర్పాటుచేసి స్థానికంగాఉండే అఖిలపక్ష కమిటీనిర్ణయాల ప్రకారం పట్టాలు ఇవ్వవలసిఉంటుంది దానిమీద వచ్చే పేచీలను జిల్లా అఖిలపక్షకమిటీ పరిష్కారం చేయవలసి వుంటుంది ఇవి ప్రధానమైన అంశాలు ఈరూల్సులో ఆచరణలో చెడ్డగాఉండదని మంత్రిగారు అన్నారు అయినా అట్లా జరగడంకూడా ఉన్నది Eviction గురించి వ్రాస్తూ land assignment lists పూర్తి అయేవరకు ఈరోజున భూమిపై ఉన్నవారెవరిని తొలగించకూడదని రూల్సులోచెప్పారు అది బాగానేవుంది కాని ఆఖరున ఒక్క phrase పెట్టారు "unless of course the lands encroached upon are already classified as such" అన్నారు రూల్సుప్రకారం అంతా తేల్చేవరకు భూమిమీద వున్నవారి నెవరిని తొలగించకూడదనిచెప్పికూడా, 'అశ్వత్థామ హతః కుంజరః' అన్నట్లు, ఈ phrase చేర్చారు భారతంలో చెప్పినట్లు అశ్వత్థామ హతః అని వినీ విననట్లుఅంటే ఫరవాలేదు. కాని ఇక్కడ ఈ చేర్చిన phrase పెద్దదై మొదటిభాగం వెనుకకుపోతే చాలాచిక్కులు కలుగుతాయి ఇదివరకే అట్లా పరిగణించబడకపోతే evictions ఆపుచేస్తామని అన్నారు మంత్రిగారి ఉద్దేశం ఇది కావచ్చును—గ్రామకంఠంమీదనో రోడ్డుమీదనో పుంతమీదనో ఎవరైనా పీఠంవేసుకుని కూర్చుంటే వానిని తొలగించడానికి వీలులేదని, హక్కు లేదనిఅంటే ఎట్లా అని అదే ఉద్దేశమైతే అభ్యంతరమేమీలేదు ఆపేరుతో కాకుండా general clause క్రింద తొలగించడం ప్రారంభిస్తే అసలు సూత్రానికే విరుద్ధంఅవుతుంది. ఈరూల్సుపై మేముచేసిన సూచనలను దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను స్థానికంగా ఏర్పాటుచేయబడిన అఖిలపక్ష కమిటీల ద్వారా ఒకసంవత్సరంలోపుగా assignment కార్యక్రమం పూర్తికావాలి, ఆ కమిటీ నిర్ణయాలపై అప్పీలుకు అఖిలపక్ష జిల్లాకమిటీలుకూడా ఏర్పాటు చేయాలి ఇది మా ముఖ్యమైన సూచన ఈరకంగా ఈకార్యక్రమం పూర్తిచేస్తే గ్రామాలలో పెరుగుతున్న నిరుద్యోగాన్ని తిండిలేని పరిస్థితులను కొంతవరకైన తగ్గించి జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమంలో ప్రజలందరు ఉత్సాహంతో పాల్గొనడానికి కొంతవరకైనా ప్రాతిపదిక ఏర్పడుతుంది మొత్తం భూసమస్య పరిష్కారానికి సీలింగ్సుచట్టం వచ్చేవరకు ఆగవలసివున్నా, ఉన్న

భూమిని ఈరకంగా పంచినట్లయితే కొంతవరకైనా సమస్యలను పరిష్కరించ డానికి వీలు అవుతుంది ఆరీతిగా చేయాలని కోరుతూ ముగిస్తున్నాను

శ్రీ కె వెంకటరావు అధ్యక్షా, నిన్న, ఈరోజున 29 మంది స్నేహితులు ఈ land assignments rules గురించి దీర్ఘమైన చర్చ మన అందరి ముందర జరపడం తటస్థించింది నేను నిన్న తమకుమనవిచేసినట్లు, తెలంగాణాలో land assignment rules శాస్త్రబద్ధమై ఉన్నాయి Land Revenue Act లో నున్న 172 వ సెక్షన్ క్రింద కొన్ని నిబంధనలు తయారుచేసి వాటిని అమలు చేయడం ఇక్కడ అలవాటు ఆంధ్రప్రాంతంలో B S O ను బట్టి గవర్నమెంటు ఇచ్చిన సర్క్యులర్లను బట్టి executive orders క్రింద ఈ పని జరుగుతోంది రెండింటిని ఒకేసారిగా సమన్వయం చేయడానికి వీలులేకపోయినప్పటికి ఒకటే భావాలతో రెండు జీ వో లను తయారుచేసి జూలై 20 న జారీచేయడం తటస్థించింది ఇప్పుడు వాటిని అనుసరించి కొంత చరిత్ర జరిగింది చర్చలో పాల్గొన్న చాలామంది తెలంగాణా పక్షంనుంచి మాట్లాడారు మాట్లాడుతూ ఇక్కడ అమలులో ఉన్న కొన్ని కష్టాలను నిరూపించారు అందులో కొన్ని పునాదిసిద్ధమైన కష్టాలున్నాయి అందరూ 14 వ నెంబరు సర్క్యులరును ఉద హరించారు విచారణ చేసి చూడగా 14 వ నెంబరు సర్క్యులరు శాస్త్రబద్ధ మైనది కాదు Land Revenue Act క్రింద దానిని విడుదల చేయలేదు Independent circular గా విడుదల చేసినారు ఈ విషయమై కోర్టుకు వెళ్ళ లేదు కాబట్టి సర్క్యులరు అమలులోనే ఉన్నది ఇన్నాళ్ళు అమలులో ఉన్నది కనుక ఇప్పుడు కాదు అనడానికి వీలులేదు అయితే కోర్టుకు వెడితే నిలుస్తుందో లేదో చెప్పడానికి నేను లాయరును కాదు కాబట్టి, ధైర్యంగా చెప్పలేకుండా ఉన్నాను చేసిన సర్క్యులరును 172 వ సెక్షను క్రింద చేశామని అంటే, తప్పో ఒప్పో motive ను question చేయకుండా ఉండడానికి వీలున్నది అప్పటి సాంప్రదాయం ప్రకారం ఇప్పుడు వచ్చింది 14 వ సర్క్యులరు enforcement గురించి అనేక చర్చలు జరిగాయి అందులో చాలా lacunae కనిపించి బోర్డు వారు ఒక సర్క్యులరు జారీచేశారు 14 వ నెంబరు సర్క్యులరును strict గా enforce చేయాలని strict enforcement వల్ల అనుకున్న కార్యక్రమాలు కొన్ని జరుగలేదు For example తరి భూములు చేస్తుంటే పట్టా ఇవ్వాలని సంకల్పంతో ఉంటే 10% గైరాన్ లేకపోయింది లేకపోతే ఏమైనట్లు ? గైరాన్‌లోనుంచి తీసి కొంత భాగాన్ని మరొకరకంగా assign చేయడానికి వీలున్నదా, లేదా అనే విషయం వచ్చింది అదిగాక family holding కు మించ కుండా ఉండాలి అన్నారు అంటే individual కా? family కా ? Use చేసిన మాట family అని వ్యక్తి family లోనివాడే అని ప్రతివ్యక్తి family holding

వరకు అక్టే పెట్టుకోవచ్చునని అర్థం చెప్పడానికి వీలున్నది అందుచేత ప్రతి వ్యక్తికి family holding వరకు ఇవ్వవచ్చునా, లేక ఒక family కి family holding వరకు మించకుండా ఇవ్వవచ్చునా అనే విషయం తేలిందికాదు దరిమిలా 1950 వ సంవత్సరం 64 వ సర్క్యులరునుంచి మొదలుపెట్టాలి 1954-55 లో కొన్ని సర్క్యులర్లు వచ్చాయి 1956 వ సంవత్సరంలో 6 వ పేరా proviso గురించి కొంత వ్యవహారం ఉన్నది

అదికాకుండా ఇంకొక order కూడ వేశారు దాని తరువాత ఏ పని జరిగినా అది సక్రమమా, అక్రమమా అని judge చేయడానికి ఒకగీటు గీశారు ఈ పరిస్థితులలో 8-9-57 తేదీన ఒక circular ద్వారా కొంత clarification ఇవ్వబడింది Circular లో వున్నవాటికి ఇక్కడచెప్పిన వివరాలకు కొంత విరోధం కాకపోయినా, అమలులో కొన్ని తేడాలువున్నట్లు కనుపిస్తోంది రెండు రోజుల నుంచి జరిగినచర్చలఫలితముగా శాసనసభనిర్ణయము తీసుకొనడానికి అవకాశము కలుగుతుంది. నాఅభిప్రాయములు శాసనసభా వేదికమీద నిలబడి చెప్పడము అవుతుంది కాని ప్రభుత్వముయొక్క అభిప్రాయాలు చెప్పడానికి వీలులేదు వారు చెప్పిన విషయాలు తమముందు పెడుతున్నాను (1) తెలంగాణాలో పోరంబోకు అనే శబ్దానికి అర్థమేమి ? ఆంధ్రలోని పోరంబోకు అర్థమునకు దీనికి వ్యత్యాసమువుంది గ్రామము మధ్యలో పుంతలు, డొంకలు సాముదాయకముగా వినియోగించుకొంటూ హక్కు కలిగినవాటిని పోరంబోకులంటారు ఇక్కడ వ్యవసాయానికి యోగ్యమైన భూములను పోరంబోకులు అంటారు పోరంబోకు అనే శబ్దాన్ని define చేయవలసిన ఆవశ్యకతనుగురించి చర్చలో ప్రాముఖ్యము కనపడింది బంచరాయి భూములను ఉండనివ్వాలా లేక ఎన్ని ఎకరాలు వుంచాలి ? అవసరం వెంబడిని దానిని నిర్ణయించేటట్లుగా వుండాలా? మూలలోవున్న విడిప్రదేశాలలో వున్నవాటిని బంచరాయి భూములుగా వుంచాలా ? పశువులకు వినియోగించే పచ్చికబయళ్ళను అక్టే పెట్టవలసిన న్యాయమువుందా ? అన్నప్రశ్నలు వచ్చినవి మనిషికి ముందు తినడానికి సరిగా ఆహారము లేకుండావుంటే గొర్రెలకు, మేకలకు కేటాయించడ మెందుకని ఒక వాదన ఉన్నది ఒకరి position లో కొంతభూమి వుందనుకోండి అది మనము నిర్ణయించుకొన్న దానికంటె ఎక్కువవుంటే అది వారికి వదలి పెట్టాలా లేక మేము నిర్ణయించినదానికి ఎక్కువవుందని ఇంకొకరికి ఇచ్చే యత్నము చేయడమా? ఈ విషయములో రెండుభావాలు వెలిబుచ్చారు ఒకరి స్వాధీనంలో చాలరోజులనుంచి వున్నట్లయితే అది ఇప్పుడు ముట్టుకొనవద్దు

ముందుకే ఈ నిర్ణయాలను ప్రమాణాలను వినియోగించవలసినదిగా ఒక విమర్శ వచ్చింది లావునీ కమిటీని 1958 మేలో రద్దుచేశారు అంతవరకు కొంత కార్యకలాపము జరిగింది దానిని రద్దుచేయడమువల్ల యివాళ వున్న పరిస్థితులలో పరిపూర్ణత లేదు కనుక, వాటిని ఎలాగో దరిమిలాను చేసుకోవాలి అనేవాదన ఒకటివుంది 14 వ circular లో దానికి సరిపోయిన ఒక సూచనవుంది మరల తిరిగి లావునీ కమిటీలు పెట్టుకోవాలా? పెట్టుకొనవలసి వచ్చినట్లయితే ఫిర్కా basis మీద వుండాలా, తహశీలు basis మీద వుండాలా? దానిమీద appeal వుండాలా? ఈ విషయములో 4 భాగాలుగా వచ్చింది 5 వ భాగము తటాకాలమధ్యను, గుంటలమధ్యను వున్న భూమిని వ్యవసాయము చేసుకొనవచ్చునా? ఎంతవరకు చేసుకోవాలి? నదులు ప్రవహించేటప్పుడు దానికి ఇరుప్రక్కలవున్న ఎత్తుభూమిని వ్యవసాయానికి వదలిపెట్టాలా అనే విషయాలన్ని ఒకgroupక్రిందకువస్తవి Quantum of land to be assigned అనే విషయము చర్చకు వచ్చింది Family holding వుండాలా? Basic holding వుండాలా? అంతకన్న తక్కువవుండాలా? అన్నదానిమీద చర్చ వచ్చింది ఖారిజ్‌కాతా అన్నప్పటికి పంటభూమి వదిలిపెట్టుకొని ఎవరు వెళ్లరుకదా! 3 వంతుల పంటకు లాయకీఅయిన భూమి కాదేమో దానిని waste land క్రింద deal చేయకుండా మెరకభూమి క్రింద deal చేస్తే బాగుంటుందని కొంతమంది చెప్పారు తయారైన list ను తిరిగి scrutinise చేయవలయునని చెప్పారు 10 ఎకరాలు వున్నచోటకూడా ఏదో కారణంవల్ల తేడాలు వచ్చి వుండవచ్చు Reserve చేయవలసిన భూములు గురించి పట్వారీలు ఖారిజ్‌కాతా, బంచరాయి అని వ్రాస్తారు ఇది ఒకసారి check-up చేయవలసిన భాగాన్నికూడ తీసుకొనివచ్చారు Long occupation కలిగివున్న వారిని evict చేయవద్దని ఒకభావమువుంది సుందరయ్యగారు ఒకవిషయము చెప్పారు Joint Co-operative Farming గురించి స్థూలముగా చూసుకొంటే ఇప్పుడు మనకు వున్నవి చిన్నచిన్న భూఖండాలు మాత్రమే, environmentsను బట్టి మనిషి స్వభావము మారుతూవుంటుందని కమ్యూనిష్టు సోదరులు చెపుతూ వుంటారు మనము చదువుకొనిన విద్యవల్ల నేర్చుకొన్న అనుభవములవల్ల, పుట్టుకతో వచ్చిన బుద్ధులు కొన్ని వుంటాయి కొన్ని మారి పోవచ్చును నేను పుట్టడము గోదావరి గర్భములో నాకు తెలిసివున్నంతవరకు మా ప్రాంతములో రామచంద్రపురం తాలూకా చాల ప్రధాన స్థానాన్ని అలంకరించిన తహశీలు ఆ తాలూకాలో పోరంబోకు భూమి అంతా కలిపి 4 ఎకరాలు వుంది, ఇదివరకు తాలూకా జనాభా 3 లక్షలు ఇప్పుడు 4 లక్షలకు దాటి వుంటుంది తాలూకా మొత్తంమీద 4 ఎకరాలు పోరంబోకు భూమి

వుంది పోరంబోకు కానిది occupy చేసుకొన్నారంటే నాకు ఒళ్ళు జల్లుమన్నది కొన్ని గ్రామాలలో పగలు స్త్రీలకు బయటికి వెళ్ళడానికిలేక రాత్రి 8,9 గంటలకు పడే బాధలు చెప్పడానికి వీలులేనివి నా constituency లో ఇలాంటి ప్రదేశాలు ఉన్నవి కాలువదాటి వెళ్లవలెనంటే అక్కడ foot bridge కట్టించాలి రాత్రివేళ అంతదూరము వెళ్ళడానికి స్త్రీలు భయపడతారు మా central delta లో 3 తహశీల్లు ఉన్నవి కొత్తపేట, అమలాపురం, రాజోలు మొత్తం 644 చదరపు మైళ్ళు, గత జనాభా లెక్కల ప్రకారం 6,50,000 పైన ఉన్నారు ఇప్పుడు 7 లక్షలు దాటి వుంటుంది చదరపు మైలుకు 1000 మంది చొప్పున వున్నారు ఇంతమంది జనాభావున్న చోట్లలోకూడా సాముదాయకభూమి వుండకూడదు, భూమినంతనూ ఉపయోగించుకోవాలనడము నా మనస్సుకు కష్టంగా వుంది నా చారిత్రక అనుభవాలనుబట్టి ఈ rules తయారుచేయడములో నా మనస్సులో నాకు తెలియకుండా ఏదయినా ప్రవేశించి అడ్డుపడితే నేను దానిని justify చేసుకోను. Criticise చేసుకోను ఈ సమస్యలను పరిష్కరించడానికి కొన్ని పనులను మన చేతుల లోనికి తీసుకొనక తప్పదు

మొట్టమొదటి విషయం పోరంబోకులు ఆంధ్ర ప్రాంతంలోను, తెలంగాణా ప్రాంతంలోను- ఈ పోరంబోకుల స్వభావంలో తేడా ఉన్నది ఆ 'మాట' ను తిరిగి నిర్వచించుకొనవలసిన ధర్మము ఉన్నదని నేను వ్యక్తిగతముగా భావిస్తున్నాను అది సాధ్యమవుతుందని నానమ్మకం

బంచరాయీల విషయంలో అసలు అవి తీసివేయాలా ? లేక 10% ఉంచాలా ? ఏమి చేయాలి ? మిగిలిన బంచరాయీని ఏవిధంగా వినియోగించుకోవాలి ?— అనేది ప్రధానసమస్య ఒకవిషయం చెబుతాను ఆవులకు, మేకలకు భూమిని వదిలిపెట్టి మనుష్యులకు భోజనము పెట్టరా ? అని అంటున్నారు మనుషులు తినేది ఏచోళ్లో, జొన్నలో అయితే సభ్యులు చెప్పింది నిజమే కాని నిత్యమూ గడ్డినేతిని వృద్ధిపొందే గొర్రెలు, మేకలు, భోజనానికి అక్కరలేదా అని అడుగుతున్నాను (నవ్వు)

శ్రీ ఆర్ నారాయణరెడ్డి కోళ్ళు ఉన్నవి

శ్రీ కె వెంకటరావు నాకు కోళ్లూ అక్కరలేదు, గొర్రెలూ, మేకలూ అక్కరలేదు ఊరికే చెబుతున్నాను వీటిని ఎక్కడ మేపాలి ? అవికూడ భోజనంలో భాగమేకదా? వాటినిగురించికూడ కొంత కరుణతో ఆలోచించాలి

శ్రీ యమ్ సత్యనారాయణరాజు (చీపురుపల్లి-జనరల్) గొర్రెలు వ్యవసాయమునకు అవసరం వాటి ఎరువు, భూములకు కావాలి

శ్రీ కె వెంకటరావు నాకు తెలుసు గొర్రెలు ఉండాలనేవారున్నారు ఈరెండు సమస్యలను సమన్వయం చేయాలి ఇప్పుడు పెద్దపెద్ద theories వస్తున్నాయి Grean belt villages ఉండాలంటున్నారు అమెరికాలో విహారము కోసమయితే, మనకు ఆహారంకోసం కావాలి ఈ విషయాలన్నీ ఆలోచించి ఈ బంచరాయీ సమస్య పరిష్కరించవలసిన అవసరం, న్యాయం ఉన్నది

Evictions గురించి చెప్పారు ఈ సందర్భంలో సుందరయ్యగారు correct గా చెప్పారు 10, 15 ఏండ్లనుంచి ఇళ్ళుకట్టుకొని ఉన్నవారిని పొమ్మంటే కష్టమే అది వేరే విషయం కాని గతరాత్రి ఖాళీగావున్న స్థలములో తెల్లవారేసరికి ఇల్లువేసుకొనివుంటే ఏమిచెయ్యమంటారో చెప్పండి అటువంటివారిని 15 ఏళ్ళనుంచి ఉన్నవారితో కలిపి ఆలోచించడం న్యాయం కాదు కాబట్టి fresh occupants, కొత్తగా వెళ్ళి ప్రవేశించకుండా ఉండేందుకు చూడాలి కాని ఇప్పుడు lists పూర్తి అయ్యేవరకు, ఇదివరకటినుంచి ఉన్న వారిని అవతలకు పంపనక్కరలేదు ఈ పోరంబోకు అనే మాట యొక్క నిర్వచనం మార్చడంలో అనుకున్న కష్టంకూడ చాల వరకు తగ్గిపోతుంది Misinterpretation కు scope లేకుండ పోతుంది

శ్రీ బి ఎల్లారెడ్డి (బుగ్గారము) గైరాన్ భూములు, ఇదివరకు ఉన్న G O లో యిచ్చిన instructions ప్రకారం చూస్తే 'ఇది వరకు prohibited list లో ఉన్నవి తప్ప' అని ఉన్నది గైరాన్ చట్టం ప్రకారం ప్రొహిబిటెడ్ వాటిల్లోకి వస్తాయి ఈనాడు గైరాన్ దున్నుకొని జీవనం చేసుకొంటున్న వారు ఉన్నారు అటువంటివారి నందరిని ఈ రోజున బేదఖలుచేయడం జరుగుతోంది ఈ సంవత్సరం చాల మందిని దున్నుకోనివ్వకుండ చేశారు ఆ చిక్కును గురించి వివరించాలి

శ్రీ కె వెంకటరావు గవర్నమెంటుభూమి యిష్టమువచ్చినట్లు ఇవ్వాలో లేక ఒక శాసనంప్రకారం యివ్వాలో ఆలోచించాలి బీదవాడని చెప్పి, గవర్నమెంటు యిష్టంవచ్చినట్లు చేయవచ్చునా ? నేను మద్రాసు గవర్నమెంటులో రెవిన్యూ మంత్రిగా ఉన్నప్పుడు, ఒక మిత్రుడు political sufferer వచ్చి మౌంట్‌రోడ్డులోని గవర్నమెంటు ఎస్టేటులో 50 సెంట్ల భూమిని యివ్వమని అడిగాడు అక్కడ 50 సెంట్లు అంటే 5 లక్షల రూపాయల విలువ ఉంటుంది కాబట్టి గవర్నమెంటు యిష్టము వచ్చినట్లు చేయుటకు వీలుండదు నాకు ఒక్క point మనస్సుకు సరిగా తోస్తే ఎంతదూరమైనా వెళ్తాను లక్ష ఎకరాలే కాదు, యీ 32 లక్షలు యివ్వడానికి కూడ నాకు ఏమీ అభ్యంతరం లేదు కాని defying of authority మాత్రం ఒప్పుకొనను తనకు హక్కులేనిదే ఏదీ బలవం

ళంగా రాదు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని మనం ఆలోచించాలి. వైరాన్‌ప్రో కొంత భూమిని అట్టిపెట్టుకుందామంటే final decision యివాళ కాదు ఇదివరకు occupy చేసిన దానికి lists తయారు చేసుకొని, ఎవరిని అట్టి పెట్టాలనేది చూడాలి ఈ విషయం తేలేదాకా ఎక్కడ ఎవరుఉన్నా బయటికి పంపుటకు నాకు ఇష్టములేదు కొత్తగా ఎవరినీ occupy చేసుకొననివ్వవద్దు ఈ రోజున మనం ఒక position లో ఉన్నాము వారిని disturb చేయదలచుకో లేదు ఇందుకు కమిటీలు వేయమంటున్నారు ఇంకా మార్గాలుంటే చూచి నిర్ణయించుకుందాము ఇవాళ వెళ్ళి ప్రవేశించేవారిని తప్ప ఇదివరకటినుంచి ఉన్న వారిని ఏమీ చేయరు బేదఖలు చేసే ఉద్దేశం లేదు

శ్రీ బి ఎల్లారెడ్డి అది clarify చేస్తూ instructions పంపితే బాగుంటుంది

శ్రీ కె వెంకటరావు తరువాత విషయం లావునీ కమీటీల గురించి అది మరాటీ పేరు అని ఆఫీసర్సు చెప్పారు మిగిలిన భూముల పంపకమునకు distribution agency ఎలా arrange చేయాలో, అధికారం లేకుండా occupy చేసుకొన్న భూముల విషయం ఎవరు నిర్ణయించాలి అనే point కూడ ఆలోచిస్తున్నాము

తరువాత ఎన్ని ఎకరాలు ఉండాలి, flexible గా ఉండాలా? Family holding ను ఎందుకు తీసుకొనలేదు?— అనే విషయం ఉన్నది మిత్రులు రెండు మూడు అభిప్రాయాలు చెప్పారు ఆలోచించి ఒక fixed quantum నిర్ణయిస్తాము Flexibility ఉండక తప్పదు

చెరువులను గురించి ఉన్నది నాకు మనస్సులో సంప్రదాయమైన భావం ఒకటి ఉన్నది పైన వ్యవసాయం చేసుకోదలచిన వ్యక్తి ముందర చెరువుగట్టు తెగగొట్టేస్తాడు ఆ మధ్య ఒకరు చెప్పారు ఇద్దరు అప్పాచెల్లెళ్లు ఉండేవారట. ఒకావిడకు దీపం ఉంటే నిద్దరపట్టదు ఇంకొకావిడకు దీపం లేకపోతే నిద్దర పట్టదు ఒకావిడ దీపం ఆర్పివేస్తే యింకొకావిడ దీపం వెలిగిస్తూండేది ఆ విధంగానే ఉన్నది ఈ సమస్య కూడ పైన వ్యవసాయం చేసుకోవాలంటే చెరువు గట్టు తెగ్గొట్టేసి ఏ ఉల్లిపాయలో వేసుకుంటే బాగుంటుందనే అభిప్రాయంలో ఆరాచకం లేకపోలేదు ఒక విషయం అంగీకరిస్తాను చెరువు మరమ్మతు చేయించము అనే నిర్ణయం తీసుకుంటే ఆ పని చేయవచ్చు దీనిలో చాల conflict ఉన్నది సుందరయ్యగారు నా దృష్టికి ఒక విషయం తెచ్చారు చెరువు గట్టు కొట్టేసి, పైన రవ్వంత ఉన్నవారికి, 300 మందికి పట్టాలు యిచ్చారన్నారు

శ్రీ పి సుందరయ్య అక్కడి రైతులు కొట్టివేయలేదు ప్రభుత్వమే కొట్టివేయించింది

శ్రీ కె వెంకటరావు ఎవరు కొట్టివేస్తేనేమి, result చెబుతున్నాను రైతులే యిష్టపడ్డారో, ఎవరు చేశారో నేను విచారణ చేయలేదు ఎవరైనా దుర్మార్గం చేస్తే గర్హ్యనీయమే హర్షించతగినది కాదు

శ్రీ బి ఎల్లారెడ్డి అటువంటి పాడుపనులు చేస్తే ఎవరూ హర్షించరు ఇది general feature కాదు తెలంగాణాలో రెండవ పంటకు చేస్తూంటారు అప్పుడు నీరు ఎక్కువగా ఉండదు

శ్రీ కె వెంకటరావు అక్కడచేసినా, ఇక్కడచేసినా ఆపని తప్పుఅవుతుంది రెండు మూడేళ్ళలో నాలుగుకోట్ల రూపాయలు ఇక్కడ, అక్కడ మైనర్ ఇరిగేషన్ స్కీములకొరకు ఖర్చుపెట్టాలి అనుకొన్నాము ఇంతవరకు చెడిపోయిఉన్న కుంటలు బాగుచేయాలి "ఇక ఆచెరువు బాగుచేసిన లాభంలేదు, మెరక అయిపోయింది, ఇక అక్కడ నీళ్లు నిలిచేదిలేదు" అని అనుకొన్నస్థలాలను ఎసైన్ చేద్దాము ఇప్పుడు చెరువులో నీరునిలిస్తే క్రిందిచేను పండుతుంది తైబందిక్రింద ప్రతిపడు వందలాదితగూలు నడుస్తున్నవి ఈపడు 20 ఎకరాలు పండుతుంది, పైపడు (మీదకు) 40 ఎకరాలు పండుతుంది అని అక్కడకువెళ్ళి పంచాయితీ తీరుస్తూ వుండాలి ఆమధ్య నాదగ్గరకు ఒక కేసువచ్చింది చెరువు పక్కనఉన్న 15 ఎకరాలు వదలిపెట్టి ఒక ఫర్లాంగుఅవతల ఉన్నదానికి తైబంది చేశారు ఇలాంటిలోపాలు వస్తున్నాయి కాబట్టి, ఇక ఎప్పుడూ పనికిరావను కొన్న చెరువు గర్భంలో పట్టాలు ఇవ్వవచ్చును ఆచెరువులను మరమ్మతు చేద్దామనుకొంటే మాత్రం వాటికి పట్టాలుఇచ్చేందుకు అవకాశంఉండదని నేను మనవిచేస్తున్నాను రీసర్వే చేయించాలని కొందరు చెప్పారు కావలసినచోట్ల రీసర్వేచేయవచ్చును 40 ఎకరాలు గైరాన్ఉన్నచోట్ల, 4 ఎకరాలు ఉన్నట్లు సర్వేలోవున్నదని ఎవరో కంప్లయింట్ చేశారు ఆభూమి ఎవరో పెద్దభూస్వామి ఉపయోగించు కొంటున్నారనికూడ కంప్లయింట్ చేశారు ఇవన్నీ రొటీన్ మేటర్స్ వాటిని సరిచేయవచ్చును ఈ రూల్సుగురించి సభ్యులుచెప్పిన పాయింట్స్‌ను నోట్ చేసుకొని, వీటిమీద ప్రభుత్వం కొలదికాలంలోనే నిర్ణయం తీసుకొని, వీటిని ఫైనలైజ్ చేసినతర్వాత, మళ్ళీ సభ్యులముందుకు ఇవి తీసుకు వస్తాము

ఇక, ఆఖరువిషయం ఒకటిచెప్పి ముగిస్తాను కొందరుసభ్యులు జాయింట్ కో-ఆపరేటివ్ ఫార్మింగ్‌గురించి చెప్పారు కో-ఆపరేటివ్ ఫార్మింగ్స్‌ను ఎంకరేజ్ చేయవలెననేది, మన భారతదేశంలోఉన్న ప్లానింగ్‌కమిషన్ వారియొక్క

అభిప్రాయము నేను ప్లానింగ్ కమిషన్ చెప్పినట్లు చేయవలసినవాడిని కనుక, వారుచెప్పింది మనసులోపెట్టుకొని కార్యకలాపములు చేయవలసిన ఆవశ్యకత ఏర్పడుతున్నది ఉదాహరణకు కొల్లేరుసరస్సుకు సంబంధించి స్పెషల్‌స్టాఫ్‌ను వేశాము అక్కడ వాటర్ తీసివేస్తే, 50 వేల ఎకరాలసాగుకు లాయకుకై భూమి వస్తుందని అంటున్నారు దీనిని ఎకరం, రెండు ఎకరాలచొప్పున పంచి పెట్టడమా, లేక అక్కడ కో-ఆపరేటివ్ ఫార్మింగ్ పెట్టి, దానికి సహాయము చేయటమా, అన్నవిషయం వచ్చింది ఇదివరకు మేముచేసిన కొన్ని ఎక్స్‌పెర్‌మెంట్స్ ఫెయిల్ అయ్యాయి, కొన్ని సక్‌సెస్ అయ్యాయి ఈనాడు కొత్త భావాలప్రకారం, కొత్తపద్ధతుల ప్రకారం కో-ఆపరేటివ్ ఫార్మింగ్స్ నడపాలని అనుకొంటున్నాము ఈసంవత్సరం ప్రభుత్వంవారు రెండుసొసైటీలు (వెయ్యి ఎకరాలకు) రిజిస్టరుచేసి, వాటికి ఇంజన్స్ కొనిపెట్టి, పెట్టుబడిపెట్టి, దానిలో 600 మంది మెంబర్సును చేర్చుకొని, వ్యవసాయం చేయించి ఏవిధంగా అవుతుందో చూద్దామని చూస్తున్నాము అటువంటి పరిస్థితులలో, జాయింట్ ఫార్మింగ్ పద్ధతి వద్దు అని అంటే, దానిని నేను అంగీకరించేస్థితిలో లేను అది పాడైపోతే నేనేమీచెప్పలేను అది బాగు అవుతుందనే ఉద్దేశంతోనే అది బాగు కావాలనే కోరికతోనే ఇంతడబ్బు పెట్టుబడిపెట్టి చేయిస్తున్నాము మా నమ్మకము ఏమిటంటే, అక్కడ గాలిఉంటే తప్పకుండా బాగా పండేఅవకాశం ఉన్నది అక్కడ సక్‌సెస్ అవుతుందనే నమ్మకంతో ఉన్నాము తక్కువ భూమి ఉన్నచోట, ఇండివిడ్యుయల్స్‌కు ఇవ్వవచ్చు అభివృద్ధిచేయదగ్గ, వ్యవసాయ యోగ్యమైన, విశాలమైనభూమి ఉన్నచోట్ల యీ నూతన భావాలను ప్రవేశపెట్టటానికి వీలుంటుంది

గౌరవసభ్యులు ఇచ్చిన సూచనలు దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వీటిపైన తుదినిర్ణయం తీసుకొంటుంది రేపు కౌన్సిల్‌లో దీనిపైన డిస్కషన్ అయిపోగానే ప్రభుత్వం యొక్క తుదినిర్ణయం త్వరలోనే ప్రచురించే యత్నం చేస్తాము నేను మొదట చెప్పినట్లు, 1959 వ సంవత్సరం అంతంలోపల యీ సమస్య పూర్తిచేయాలనే సంకల్పం ఉన్నది ఈ విషయం చెప్పినపుడు, కొంతమంది వేళాకోళంచేశారు, కొంతమంది సంతోషించారు నేను నా యత్నం పూర్తిచేయాలనే ఉద్దేశంతో ఉన్నాను ఈ సమస్య పూర్తిఅయితే సంతోషిస్తాను. లేకపోతే, యీ సమస్యను చాలావరకు పరిష్కరించి, చాలాదూరం వరకు యీ వ్యవహారం జరిగిందని సంతోషిస్తాను ఈ రూల్సుపై ఇంత నెమ్మదిగా, ఎట్టి ఉద్రేకము లేకుండా చర్చజరిగి, సభ్యులందరూ తమ సలహాలు, సహకారాలు అందించినందుకు, సభ్యులందరకూ వ్యక్తిగతంగా నేను వందనాలు సమర్పిస్తున్నాను

శ్రీ బి కేశవరెడ్డి (ఘాన్‌పూర్) ఇది ఎలాగూ 1959 సంవత్సర అంతంలో పూర్తిచేయబోతున్నామని మంత్రిగారు చెబుతున్నారు కాబట్టి, యీమధ్యకాలంలో ఆక్యుపేషన్‌లో ఉన్నవాళ్ళకు తావాన్లు తగలకుండా చూస్తారా ? తెలంగాణాలో లావునీ భూములు గవర్నమెంటుకు సంక్రమిస్తవి అవి గవర్నమెంటు భూములు కాబట్టి, ఆక్షన్ చేయకుండా, యీ రూల్సు ప్రకారం ఎసైన్ చేసే అవకాశం కల్పిస్తారా ? ఈ రెండు విషయాలు క్లేరిఫై చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను

శ్రీ కె వెంకట్రావు పబ్లిక్ ఇంటరెస్టును దృష్టిలో పెట్టుకొని, ఎవరిని ప్రస్తుతం బయటకు పంపదలచుకోలేదు బీదవాడికి సహాయంచేయాలనే ఉద్దేశంతో ప్రయత్నం చేస్తున్నాము నాకు లావునీ భూములయొక్క సిట్యుయేషన్ డిటెయిల్డుగా తెలియదు తరువాత కేశవరెడ్డిగారు నాతో డిస్కస్ చేసినపుడు, ఆ సందర్భాలు తెలుసుకొని చర్యతీసుకొంటాము

మిస్టర్ ఛైర్‌మన్ ఈ సభ వాయిదావేయడమైనది తిరిగి సోమవారం 9 గంటలకు సమావేశము అవుదాము

***(The House then adjourned till 9 a. m on Monday, the 15th December, 1958 )***